# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 321 | హైదరాబాద్ | బుధవారం | 07-05-2025 | పేజీలు: 08 | వెల 4/-


## యుద్ధం.. ఏ క్షణమైనా!

ఓవైపు ప్రధాని మోదీ వరుస భేటీలు

ఇంకోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్

పాకిస్థాన్‌తో యుద్ధమంటూ ప్రచారం

ఉగ్ర మూకపై సర్జికల్ స్ట్రయిక్స్ అంటూ వార్తలు

అజిత్ దోవల్‌కు పీఎం కీలక ఆదేశాలు



## ముఖ్యమంత్రి ముక్కు సూటి మనిషి..

గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నాం

బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు..

బీజేపీ కేంద్రం లో పాలన చేతకాకపోతే దిగమను

పెహల్గం వైఫల్యం కి దిగి పో అనాలా..?

బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..?

మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు



## కేసీఆర్‌ను దూషిస్తే నాలుక చీరేస్తాం

రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

పాలన చేతగాకపోతే రాజీనామా చెయ్

అందాల పోటీలు నిర్వహించేందుకు పైసలుంటాయి

హామీలు అమలు చేసేందుకు ఉండవా?

పరిపాలన చేతగాక పోతే తప్పుకో



## చేతకాకుంటే రాజీనామా చెయ్!

రాష్ట్ర ఉద్యోగులు బెదిరింపులకు లొంగరు

ఆపద వచ్చినప్పుడు ప్లానింగ్, కమిట్మెంట్ ఉండాలి

ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాకుంటే రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో తమ ఉద్యోగాలు పోయినా సరే తమకు స్వరాష్ట్రం కావాలని కొట్లాడిన కార్మికులు, ఉద్యోగులు ఇలాంటి

..మిగతా 2లో



## గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష..

ఓబులాపురం మైనింగ్ కేసులో

గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష..

నా వయసుతో పాటు సామాజిక సేవలను

గుర్తించి శిక్ష తగ్గించాలని వినతి..

నేను ప్రజా సేవ చేయడంతో

ప్రజలు నన్ను ఆదరిస్తున్నారు: గాలి జనార్ధన్ రెడ్డి



## కల్తీ కల్లు తాగి 83 మందికి అస్వస్థత..

నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు వల్ల 83 మందికి అస్వస్థత

ఆల్ప్రాజోలం కలిపినా కల్లు తాగడం వల్ల అస్వస్థత

కల్తీ కల్లుపై తెలంగాణ నార్కోటిక్ బ్యూరో అవగాహన

అవగాహన కార్యక్రమాల కోసం 26 బృందాలు ఏర్పాటు




## ఆర్టీసీ సమ్మె వాయిదా

మంత్రితో కార్మిక జేఏసీ చర్చలు సఫలం

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సుముఖత

సీఎంతో మాట్లాడి క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం

గత ప్రభుత్వం వల్లే ఆర్టీసీ నిర్వీర్యం

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

# యుద్ధం.. ఏ క్షణమైనా!

- ఓవైపు ప్రధాని మోదీ వరుస భేటీలు
- ఇంకోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్
- పాకిస్థాన్‌తో యుద్ధమంటూ ప్రచారం
- ఉగ్ర మూకపై సర్జికల్ స్ట్రయిక్స్ అంటూ వార్తలు
- అజిత్ దోవల్‌కు పీఎం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, మే 06(ప్రజాక్షేత్రం):** పహాల్గామ్ ఘటన తర్వాత అటు ఉగ్రమూకలు, ఇటు పదే పదే వంకరబుద్ధి చూపిస్తున్న పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పాలని సువర్ణావకాశం కోసం ఇండియా వేచిచూస్తున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే ఎప్పుడు, ఏ క్షణాన యుద్ధం జరుగుతుందో, ఎప్పుడు పాక్‌పై భారత్ భీకర దాడులకు దిగుతుందో అంచనాలకు అందని పరిస్థితి. మరోవైపు, మే 9, 10,11 తేదీల్లో పాకిస్థాన్‌పై భారత్ దాడులు చేస్తుందనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ వరుస సమావేశాలు, కీలక భేటీలతో యుద్ధంపై అంచనాలు మరింత పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లోనే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య దేశ భద్రత స్థితిగతులపై బ్రీఫింగ్ ఇచ్చారు. 48 గంటల్లో మోదీ దోవల్ ఇలా భేటీ కావడం ఇది రెండోసారి. ఈ వరుస భేటీలతో ఏ క్షణం అయినా పాక్‌తో యుద్ధం జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో ఇండియన్ ఆర్మీ సైతం హై అలర్ట్‌గానే ఉంది. ఈ భేటీలో తాజా పరిణామాలతో పాటు మాక్ డ్రిల్, పలు కీలక అంశాలపైనే లోతుగా చర్చించినట్లుగా తెలుస్తున్నది.

**మూడు కేటగిరీలుగా విభజన**

పాక్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ అలర్ట్ దాడులు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించడం జరిగింది. మూడు కేటగిరీలుగా ప్రభావిత ప్రాంతాల విభజించారు. కేటగిరీ 1లో ఢిల్లీ, తారాపూర్ అణు కేంద్రం, కేటగిరీ 2లో హైదరాబాద్, విశాఖపట్నం, 259 జిల్లాల్లో యుద్ధ ప్రభావం ఉంటుందని హోంశాఖ అంచనా వేస్తున్నది. అలాగే, బుధవారం భారత సైన్యం, ఇండియన్ నేవీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తత కోసం ఎయిర్ రైడ్ సైరన్స్ మోగించే అవకాశాలు ఉన్నాయి. వైమానిక దాడుల నుంచి రక్షించుకునేందుకు సురక్ష ప్రాంతాలకు ఎలా వెళ్లాలనేది ఈ మాక్ డ్రిల్ ఉద్దేశం. దీంతో పట్టణ నగరాల్లో సంపూర్ణంగా విద్యుత్ నిలిచిపోయే అవకాశాలున్నాయి. కీలక సంస్థలు, ప్రాజెక్టులు వాటి రక్షణకు కేంద్ర హోంశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. సోమవారం మోదీని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ కలిశారు. అంతకు మునుపు వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ కూడా సమావేశం కాగా, పీఎం దిశానిర్దేశం చేశారు.

**దెబ్బ కొట్టాల్సిందే..**

పహాల్గామ్ ఉగ్ర దాడికి పాల్పడిన వారిని, వారికి మద్దతిచ్చే వారిని ఊహకందని రీతిలో శిక్షిస్తామని ఇదివరకే పలుమార్లు ప్రధాని మోదీ ప్రకటన చేశారు. ఈ దాడికి భారతదేశం ప్రతీకారం తీర్చుకునే సమయం, విధానం, స్వభావాన్ని నిర్ణయించుకోవడానికి ఇండియన్ ఆర్మీకి పూర్తి కార్యాచరణ స్వేచ్ఛను ఇచ్చారు. ఉగ్రవాదానికి గట్టి దెబ్బ పడాలనే దేశం దృఢ సంకల్పాన్ని పదే పదే ప్రధాని నొక్కి చెబుతూ వస్తున్నారు. ఇందుకు అనుగుణంగా వరుస సమీక్షలు నిర్వహిస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. దేశ భద్రతపై ఎప్పటికప్పుడు హోం శాఖ, ముఖ్యులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

**మన జలాలు.. మన హక్కు**

పాకిస్థాన్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. దీనిపై ప్రధాని మోదీ తొలిసారి స్పందించారు. భారత్‌కు ఉద్దేశించిన జలాలు ఇక్కడే ఉంటాయని, వాటిని దేశ ప్రయోజనాలకు వాడతామని స్పష్టం చేశారు. ఇదివరకు భారత్‌కు దక్కాల్సిన నీటి వాటా కూడా బయటకు వెళ్లిపోయేదని అన్నారు. కానీ, ఇకపై ఇక్కడే ప్రవహిస్తాయని తెలిపారు.

# ఆర్టీసీ సమ్మె వాయిదా

- మంత్రితో కార్మిక జేఏసీ చర్చలు సఫలం
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సుముఖత
- సీఎంతో మాట్లాడి క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం
- గత ప్రభుత్వం వల్లే ఆర్టీసీ నిర్వీర్యం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మె వాయిదా పడింది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం వ్యక్తం చేయడంతో వాయిదా వేస్తున్నట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. సచివాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ కోదండరాం నేతృత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ, కార్మిక సంఘాల నేతలు భేటీ అయ్యారు. సమస్యలపై 3 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా పడింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం ప్రయాణికుల సౌకర్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్మికులు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తు చేశారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. సాంబశివరావు, కోదండరాంలతో కలిసి ముఖ్యమంత్రితో మాట్లాడతామని చెప్పారు. క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తే, మహాలక్ష్మి పథకం తీసుకొచ్చి ఇప్పుడిప్పుడే లాభాల బాటలో తాము నిలబెడుతున్నట్టు చెప్పారు.

**సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మె తేదీని ప్రకటిస్తాం: జేఏసీ**

ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే మళ్లీ సమ్మె తేదీని ప్రకటిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఇది తాత్కాలిక వాయిదా మాత్రమేనని వెల్లడించారు. మంత్రితో చర్చల అనంతరం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రైవేట్ విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. కారుణ్య నియామకాలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సమయం ఇచ్చేలా సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు.



**ముగ్గురు అధికారులతో కమిటీ**

ఉద్యోగుల సమస్యలపై నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్‌లతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యలకు పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. డిపోల్లో ఏయే సమస్యలు ఉన్నాయి? ఉద్యోగులు, కార్మికుల పనిభారం, ఒత్తిళ్లు, డీఏ, బకాయిలు తదితర అంశాలను అధ్యాయనం చేసి కమిటీ ప్రభుత్వానికి అందజేయనుంది.

# 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా?..

- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది
- అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించింది
- మీ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల అప్పులు చెల్లిస్తున్నాం
- సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. ఎక్కడికి వెళ్లారు?
- సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలి
- బీఆర్ఎస్ నాయకులపై మంత్రి సీతక్క ఫైర్

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. తాజాగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. సీఎం రేవంత్ రెడ్డి పై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాహకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తుందన్నారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని మండిపడ్డారు.

ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్ ది అని మంత్రి సీతక్క ఆరోపించారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరని అడిగారు. ఎందరో ఉద్యమకారులను అవమాన పరిచి బయటకు పంపిన చరిత్ర తమదని బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు. అప్పులు, అమ్మకాలు తప్ప మీరు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మీరు చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారని.. మీ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని తెలిపారు.

# కేసీఆర్‌ను దూషిస్తే నాలుక చీరేస్తాం



- పాలన చేతగాకపోతే రాజీనామా చెయ్
- అందాల పోటీలు నిర్వహించేందుకు పైసలుంటాయి
- హామీలు అమలు చేసేందుకు ఉండవా?
- పరిపాలన చేతగాక పోతే తప్పుకో
- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

రేవంత్ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చారు, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, నన్ను కోసినా ఉన్న ఆదాయానికి మించి ఉద్యోగులకు పైసా ఇవ్వలేను అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. స్వతంత్ర భారతదేశంలోనే అత్యంత అసమర్థ సీఎం అని, ఉద్యోగుల త్యాగాలపై ఇసుమంత కూడా తెలియదని మండిపడ్డారు. తెలంగాణ ఎన్జీవోల త్యాగాల స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, ఉద్యోగులకు మాజీ సీఎం కేసీఆర్ 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారన్నారు. ఉద్యోగులకు, ప్రజలకు మధ్య చిచ్చుపెట్టేలా రేవంత్ రెడ్డి మాట్లాడారని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలనే ఉద్యోగులు అడుగుతున్నారని చెప్పారు. రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇచ్చేందుకు పైసలు లేవా అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీని, మమ్మల్ని ఎన్ని తిట్టినా భరించాం, భరిస్తాం కానీ తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా మాట్లాడితే సహించేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి మాటలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం పెట్టినట్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ పార్టీలను నమ్మొద్దని ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారని, ఆ మాటలు నేడు అక్షర సత్యాలు అయ్యాయన్నారు. పరిపాలన చేతగాని సీఎం రేవంత్ రెడ్డి కాడి కింద పడేశారని సెటైర్లు వేశారు. అందాల పోటీలను నిర్వహించేందుకు పైసలుంటాయా? హామీలు అమలు చేసేందుకు ఉండవా? అంటూ నిలదీశారు.

# ముఖ్యమంత్రి ముక్కు సూటి మనిషి..

- గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నాం
- బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు..
- బీజేపీ కేంద్రం లో పాలన చేతకాకపోతే దిగమను
- పెహల్గం వైఫల్యం కి దిగి పో అనాలా..?
- బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..?
- మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

ముఖ్యమంత్రి ముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మీడియాతో మంత్రి చీట్ చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రం లో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగి పో అనాలా..? బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు మాట్లాడారు ..దానికి హర్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని. వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు వెల్లడించారు.

సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. "ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి మాట్లాడారు సీఎం. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవు అనే ఆవేదన సీఎం లో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారు" అని మంత్రి వ్యాఖ్యానించారు.

రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. "సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చు కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. సీఎం...ఈ వ్యవస్థ గురించి ప్రజలకు తెలియాలి అని చెప్పారు. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా. రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్ ఇవ్వలేక.. కేసీఆర్ ఉద్యోగుల పదవి కాలాన్ని పెంచారు. కానీ మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నాం." అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టుల తో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దు అనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

# కల్తీ కల్లు తాగి 83 మందికి అస్వస్థత..

- నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు వల్ల 83 మందికి అస్వస్థత
- ఆల్ఫాజోలం కలిపినా కల్లు తాగడం వల్ల అస్వస్థత
- కల్తీ కల్లుపై తెలంగాణ నార్కోటిక్ బ్యూరో అవగాహన
- అవగాహన కార్యక్రమాల కోసం 26 బృందాలు ఏర్పాటు

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

ఏప్రిల్ 7, 8 తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు వల్ల 83 మంది బాధితులు ఆస్పత్రి పాలయ్యారని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు. ఆల్ఫాజోలం కలిపినా కల్లు తాగడం వల్ల అస్వస్థత లోనయ్యారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో టీజీఎన్ఏబీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కల్తీ కల్లుపై తెలంగాణ నార్కోటిక్ బ్యూరో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని భావించినట్లు తెలిపారు. అవగాహన కార్యక్రమాల కోసం 26 బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

డి.ఎస్.పి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో కలిపి ఒక్కో బృందం ఏర్పాటు చేశామని డైరెక్టర్ సందీప్ శాండిల్య చెప్పారు.. 26 బృందాలు నిజామాబాద్ జిల్లాలోని 104 గ్రామాలను కవర్ చేస్తాయన్నారు. ఒక్కో బృందం నాలుగు గ్రామాలను కవర్ చేస్తుందని.. అవగాహన కార్యక్రమాల్లో గ్రామాల్లోని యూత్ కూడా భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. యూత్ భాగస్వామ్యం కోసం వారికి స్పోర్ట్స్ కిట్స్ ఇస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో, కల్లు దుకాణాల వద్ద పోస్టర్లు అతికించి కల్తీ కల్లు వల్ల అనర్థాలు వివరిస్తామన్నారు. తెలంగాణలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి అందరూ సహకరించాలని కోరారు.

# గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష..

- ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష..
- నా వయసుతో పాటు సామాజిక సేవలను గుర్తించి శిక్ష తగ్గించాలని వినతి..
- నేను ప్రజా సేవ చేయడంతో ప్రజలు నన్ను ఆదరిస్తున్నారు: గాలి జనార్ధన్ రెడ్డి

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు 14 ఏళ్ల విచారణ తర్వాత తుది తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ఐదుగురిని దోషులుగా, మరో ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. అయితే, గాలి జనార్ధన్‌రెడ్డి, బీవీ శ్రీనివాస్ రెడ్డి, గాలి పీఏ మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్‌గా ఉన్న వీడీ రాజగోపాల్‌ను కూడా దోషులుగా తేల్చింది. కాగా, వీరందరికి ఏడేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది న్యాయస్థానం.

అయితే, విచారణ సందర్భంగా గాలి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నా వయసుతో పాటు సామాజిక సేవలను గుర్తించి శిక్షను తగ్గించాలని కోరాగా.. 10 సంవత్సరాల శిక్ష ఎందుకు వేయకూడదు అని అతడ్ని సీబీఐ కోర్టు జడ్జి ప్రశ్నించారు. మీరు యావ జీవ శిక్షకు అర్హులని తేల్చి చెప్పారు న్యాయమూర్తి. ఇక, తాను సామాజిక సేవ చేయడానికి ఇంకా నాలుగు సంవత్సరాల పైబడి ఉంది అన్నారు. ఈ నేపథ్యంలో శిక్ష తగ్గించాలని గాలి జనార్ధన్ రెడ్డి కోరారు. బళ్లారితో పాటు గంగావతిలో తనను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు గాలి. తాను ఇప్పుడు ప్రజా సేవ చేస్తున్నాను.. అందుకే ప్రజలు నన్ను ఆదరిస్తున్నారని గాలి జనార్ధాన్ రెడ్డి వెల్లడించారు.

కాగా, ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో అప్పటి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. 2007 జూన్ 18వ తేదీన అనంతపురం జిల్లాలోని ఓబుళాపురం దగ్గర 95 హెక్టార్లలో గాలి జనార్ధన్‌రెడ్డి కంపెనీకి ఇనుప ఖనిజం గనుల లీజులు కట్టబెట్టింది అప్పటి వైఎస్ఆర్ సర్కార్. అయితే, ఇనుప ఖనిజం తవ్వకాలు, రవాణాఅమ్మకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు రావడంతో 2009 డిసెంబర్ 7వ తేదీన సీబీఐ కేసు ఫైల్ చేసింది. ఇక, 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేయగా.. గాలి జనార్ధన్‌రెడ్డి, గాలి పీఏ మెఫజ్ అలీఖాన్, సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, కృపానందం, బీవీ శ్రీనివాస్ రెడ్డిల పేర్లు ఛార్జిషీట్‌లో నమోదు చేర్చారు. మొత్తం 4 అభియోగపత్రాల్లో 9 మందిని నిందితులుగా సీబీఐ చేర్చింది.



# చేతకాకుంటే రాజీనామా చెయ్!

**మొదటిపేజీ తరువాయి**

బెదిరింపులకు లొంగరని హెచ్చరించారు. తెలంగాణ సమాజం ప్రేమకు తప్పితే బెదిరింపులకు భయపడదన్నారు. గతంలో ఎన్టీఆర్, కేసీఆర్ ఎస్మా ప్రయోగిస్తామంటే ఏం జరిగిందో తెలుసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని, కొందరు పేదరికంలో ఉంచారని వ్యాఖ్యానించారు. నిజాం కాలం నుండి నేటి వరకు అనేక వనరులు ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ఈటల పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కేవలం ఒక మనిషిని, ఒక పార్టీని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ దివాలా తీసిందని మాట్లాడుతున్నారని ఫైరయ్యారు. పదేండ్లలో రాష్ట్రం పీసీఐలో మొదటి స్థానంలో ఉందన్నారు. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్రం ఎలా దివాలా తీసిందో చెప్పాలని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఆపద వచ్చినప్పుడు ప్లానింగ్, కమిట్మెంట్ ఉండాలని సూచించారు. అలాంటిది సీఎంగా రేవంత్ రెడ్డిది ఏం ఆదర్శమని నిలదీశారు. ఉన్న స్కీములు కూడా ఇచ్చే దమ్ములేక ఇలా మాట్లాడుతున్నారంటూ చురకలంటించారు. ఆర్టీసీ కార్మికులకే కాదని, ఉద్యోగులకు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా అందడం లేదని ఈటల విమర్శలు చేశారు.



# కేటీఆర్.. మెదడు పని చేస్తుందా?

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చెప్తే విమర్శలా?
- బ్రెయిన్ పని చేస్తుందా లేదా?
- ప్రజలను తప్పదోవ పట్టిస్తే ఎలా?
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

కేటీఆర్ మెదడు పని చేయడం లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను నిజాయితీగా చెప్తే సీఎంపై విమర్శలు చేస్తారా అంటూ మండిపడ్డారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిందన్నారు. సమ్మె చేయొద్దని సీఎం చాలా హుందాగా వివరించారని, దానిని కేటీఆర్ వక్రీకరించి విమర్శలు చేయడం సరికాదన్నారు. గతంలో సమ్మె చేసిన వాళ్లను బండ బూతులు తిట్టింది కేసీఆర్ ప్రభుత్వమే అంటూ గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయంలో 52 రోజుల పాటు సమ్మె చేస్తే, కేసీఆర్ ఒక్క రోజు కూడా బయటకు ఇవ్వలేన్నారు. మిగులు రాష్ట్రాన్ని ఏకంగా 8 లక్షల కోట్లు అప్పుల్లోకి నెట్టివేశారని, సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లకు బిల్లులు ఎగ్గొట్టడమే కాకుండా ఉద్యోగస్తులకూ జీతాలు ఇవ్వని చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదని చామల మండిపడ్డారు.





# ఉచిత పథకాలు రద్దుచేసి విద్య, వైద్యం అందించాలి

- ఎకరంలోపు వ్యవసాయ భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలి .
- తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్.

**సూర్యాపేట టౌన్, మే 06(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అనవసరమైన ఉచిత పథకాలు రద్దుచేసి ప్రజలకు కావలసిన నాణ్యమైన విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఉచిత పథకాల పేరుతో గొప్పలకు పోయి వేలాది కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా ప్రజలకు అవసరమయ్యే విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందిస్తే ప్రజలందరూ స్వాగతిస్తారని తెలిపారు. ఉచిత విద్య అందిస్తే ఎంతోమంది నిరుపేదల పిల్లలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జబ్బు చేస్తే ఆసుపత్రుల్లో వైద్యం ఖర్చు భరించే శక్తి లేక వైద్యానికి దూరమై ఎంతోమంది పేదల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో విద్య, వైద్య రంగానికి భారీగా నిధులు కేటాయించి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం అంత ఉపయోగకరంగా లేదని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే అయినప్పటికీ బస్సుల్లో పురుషులు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని మహిళల సిగపట్లు తప్పడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూరే విధంగా దృష్టి పెట్టి పాలన కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఉచితల పేరుతో ప్రభుత్వం చేసే అప్పులకు ప్రజల పై పన్నుల భారం పడుతుందని విమర్శించారు. ప్రజలకు కావలసిన విద్య,వైద్యం తో పాటు నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తే అంతకన్నా అవసరాలు ప్రజలు ప్రభుత్వాలను అడగరని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాస సముదాయాలు ఏర్పరచుకున్న వారికి రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టేదారు పాసుపుస్తకాలు ఉండి ఎకరంలోపు ఉన్నటువంటి భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్.కె రషీద్, సారగాండ్ల కోటేశు, వెంకట్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి.

- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలి
- కార్మికులను చైతన్య పరచడానికి రాష్ట్రవ్యాప్త ఆటో యాత్ర..
- 12 వ రోజు నర్సంపేటకు చేరుకున్న ఆటో రథయాత్ర
- ఆటో డ్రైవర్ల ఆకలి కేకల మహాసభ పేరుతో 27న హైదరాబాదులో భారీ సభ
- రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు మంద రవికుమార్...

**నర్సంపేట,మే 06,(ప్రజాక్షేత్రం):**కాంగ్రెస్ పార్టీ తమ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మహాలక్ష్మి పథకం అమలైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 80 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆటో రథయాత్ర ఏప్రిల్ 25న మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రారంభమై నేడు నర్సంపేటకు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ నాయకత్వం చేరుకోవటం జరిగింది. ఈ సందర్భంగా వారి యాత్రకు బి ఆర్ టి యు,జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ఆధ్వర్యంలో నవ తెలంగాణ ఆటో యూనియన్ అనుబంధ ఆటో డ్రైవర్లు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 7 లక్షల 50 వేలు ఆటోడ్రైవర్లు ఉన్నారని మహాలక్ష్మి పథకంతో వారి జీవనోపాధి మీద దెబ్బ పడి ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని మహాలక్ష్మి పథకానికి ప్రత్యామ్నాయంగా ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న సంవత్సరానికి 12 వేల రూపాయలు కాకుండా నెల నెల 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోడ్రైవర్లను చైతన్య పరుస్తూ ఈనెల 27వ తారీకు వరకు ఆటో రథయాత్ర ప్రతి జిల్లా డివిజన్ మండల కేంద్రాన్ని తాకుతూ హైదరాబాదుకు చేరుకుంటుందని 27న ఇందిరాపార్క్ వద్ద జరిగే భారీ సభలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, టౌన్ అధ్యక్షుడు తేజవత్ సాయి మల్లంపల్లి అడ్డా అధ్యక్షుడు పూజారి బాబు మాదన్నపేట రోడ్డు అడ్డ అధ్యక్షుడు ఎం రవికుమార్ జీవన్ రఘు సాయి పవన్ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.





## డీసీఎం క్యాబ్ లో ఇరుక్కున్న డ్రైవర్

**డ్రైవర్ను శ్రమించి బయటకు తీసిన స్థానికులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 06(ప్రజాక్షేత్రం):**రంగారెడ్డి జిల్లా పరిధిలోని నందిగామ మండల కేంద్రంలోని బైపాస్ రోడ్ లో మంగళవారం తెల్లవారుజామున, రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో డీసీఎం ముందు భాగం పూర్తిగా ధ్వంసం అవడంతో డ్రైవర్ అందులో నీ ఇరుక్కుపోయాడు, ఇది గమనించిన స్థానికులు, డ్రైవర్లు, బయటికి తీసేందుకు, తీవ్రంగా శ్రమించినప్పటికీ ఫలితం లేకుండా పోవడంతో ఓ లారీ డ్రైవర్ తన వాహనం సాయం, చేసి డ్రైవర్ని సురక్షితంగా బయటికి తీశారు. ఈ మధలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు, ఒక కాలు విరిగిపోయింది వెంటనే అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలి తరలించారు. ముందుగా వెళ్తున్నా వాహనం అకస్మాత్కంగా, బ్రేక్ వేయడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రామాదానికి కారణమైన వాహనదారుడు భయంతో పారిపోయాడని స్థానికులు పేర్కొన్నారు, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వచ్చే నెల 8వ చేప మందు ప్రసాదం పంపిణీ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 06(ప్రజాక్షేత్రం):**ప్రతి సంవత్సరం మాదిరిగానే మృగశిర కార్తె, ప్రవేశం రోజైనా జూన్ 8 న ఆస్తమా రోగులకు చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు, బత్తిని కుటుంబ సభ్యులైన, బత్తిని అమర్నాథ్ గౌడ్, బత్తిని అనిరుద్గౌడ్, బత్తిని గౌరీ శంకర్ గౌడ్, మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆస్తమా, రోగులకు పంపిణీ చేసి, చేప ప్రసాదాన్ని, దూద్బౌలిలోని, తమ నివాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక వనమూలికలతో చేప ప్రసాదాన్ని తయారు చేస్తామని అనంతరం తమ కుటుంబ సభ్యులం చేప ప్రసాదాన్ని, సేవించి 11న ఉదయం ఎగ్జిబిషన్ మైదానానికి తరలించి అక్కడ చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తామని వివరించారు. ఢిల్లీ, ముంబై, కోల్కత్తా, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, ఇతర రాష్ట్రతో పాటు విదేశాల నుంచి వచ్చే ఈ చేప ప్రసాదం మందుకు, వస్తున్నట్లు తెలిపారు. నకిలీ చేప ప్రసాదాన్ని పంపిణీ చేసే వారి పట్ల ఆస్తమా, రోగులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

## నేడు వికారాబాద్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు**

**వికారాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా వద్ద బుధవారం జరగబోయే ప్రపంచ మేధావి ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగం అందించిన ప్రధాత, ప్రపంచానికి మొట్టమొదటి ఆర్థిక సూత్రాలను అందించిన ఆర్థికవేత్త, భారతదేశ ఆధునిక పితామహులు, బోధిసత్వ పరమ పూజ, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 12 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు తెలంగాణ రాష్ట్ర శాసన సభ పతి గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్య వక్తగా ప్రొఫెసర్ కాసిం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ విచ్చేస్తున్న సందర్భంగా వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో అంబేద్కర్ వాదులు, ఎమ్మార్పీఎస్ శ్రేణులు, పార్టీలకతీతంగా, సంఘాల కతీతంగా, ప్రజాస్వామ్యవాదులు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండలం ఇన్చార్జి శ్రీనివాస్ మాదిగ ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జి మధు మాదిగ మహిళ నాయకురాలు సునీత పద్మ పాల్గొన్నారు.

## జటప్రోల్ దేవాలయాలను మరల మల్లేశ్వరంలో నిర్మించాలి

**నాగర్ కర్నూల్ మే 06(ప్రజాక్షేత్రం):**జిల్లా పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో 1980లో శ్రీశైలం బ్యాక్ వాటర్ లోమునిగిపోతున్న మల్లేశ్వరం. దేవాలయాలను జటప్రోలు సంస్థానం వారు మల్లేశ్వరం దేవాలయాలను తీసుకువెళ్లారు. నాటి నాగరికతలో దేవాలయాలను తీసుకువెళ్లారు మరి ఇప్పుడు నేటి యువతరం ప్రజలు మరల తిరిగి మల్లేశ్వరంలో దేవాలయం నిర్మించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గ్రామ ప్రజలు ప్రభుత్వానికి అధికారులకు ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మన జిల్లా నుంచి మంత్రిగా ఉండడం మన అదృష్టం మా గ్రామం దేవాలయము ఎక్కడ లేని విధంగా చూడ చక్కని శిల్పాలతో చెక్కి అందచందాలతో రూపురేఖలతో రూపొందించిన దేవాలయం మల్లేశ్వరం దేవాలయం. అలాంటి దేవాలయాన్ని మల్లీ మల్లేశ్వరం గ్రామాన్ని హైలాండ్ గా టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించడం మా అదృష్టం తదుపరి ఐలాండ్ గా ప్రకటించిన పెద్దగుట్ట పైన టూరిజం గ్యారేజీలు కట్టే బదులు, జట్ పోల్ గ్రామంలో ఉన్న దేవాలయాలను తీసుకువచ్చి. మల్లీ పూర్వ వైభవంగా తీసుకురావాలని గ్రామ ప్రజలు వారి ఆవేదన ప్రభుత్వానికి వ్యక్తం చేస్తున్నారు. హైలాండ్ గా ప్రకటించిన పెద్ద గుట్ట పైన జడ్పోల్లో ఉన్న దేవాలయాలను మల్లీ మల్లేశ్వరము పెద్దగుట్ట పైన నిర్మించుకుంటే బాగుంటుందని గ్రామ ప్రజలు మంత్రి జూపల్లికి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి కి మొర పెట్టుకుంటున్నారు. పెద్దగుట్ట పైన దేవాలయాన్ని కట్టుకుంటే చుట్టుపక్కల ప్రకృతి అందాలు సముద్రాలు అలలు దేవాలయానికి తాకి పుణ్యక్షేత్రంగా ఉంటుందని గ్రామ ప్రజలు ఆవేదన రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, మా గ్రామం శివారులో నుంచి ఐకాన్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. కాబట్టి హైలాండ్ పెద్ద గుట్ట పైన దేవాలయము ఉంటే చుట్టుముట్టు ప్రాంతాల ప్రజలు తిలకిస్తాయి, పాత మల్లేశ్వరం గ్రామంలో వెలసిన దేవాలయానికి చరిత్ర ఉండేది. పురాణంలో సాధువులు మా దేవాలయం గర్భగుడి లోపలి క్రింద భాగముల నుండి సాదులు ప్రతి సంవత్సరము శివరాత్రి వచ్చినప్పుడు కాలినడకలతో శివదీక్షతో స్వాములు గర్భగుడి క్రింద గృహలోనుండి శ్రీశైలం క్షేత్రంలో ఉన్న పార్వతి పరమేశ్వరులను దర్శించుకోవడానికి ప్రయాణం చేస్తూ ఉండేవారు అని పురాణాలు చెబుతూ ఉన్నది. అనంతరం మా గ్రామ దేవాలయాలు మాకు కావాలి అని గ్రామ ప్రజలు లిఖితపూర్వకంగా ప్రజా పాలన గ్రామసభ సమక్షంలో అధికారులను ప్రభుత్వానికి తెలియపరచి మా దేవాలయాలను మా ఊర్లో నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి మరియు టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు కి మల్లేశ్వరం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ కోరడమైనది.








## ఆర్మూర్ లో హీరోయిన్ నేహా శెట్టి సందడి

**ఆర్మూర్,మే06 (ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ పట్టణంలో డీజే టిల్లు ఫేమ్ నేహా శెట్టి సందడి చేసింది.పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తాలో నూతనంగా ఎల్ వి ఆర్ షాపింగ్ మాల్ ను నేహా శెట్టి ప్రారంభించారు.ఎల్విఆర్ అంటే బ్రాండ్ అని నాణ్యతకు మన్నికకు పెట్టింది పేరు అని అన్నారు.ఆర్మూర్ లో ఎల్ వి ఆర్ షాపింగ్ మాల్ అభివృద్ధి పథంలో రావాలని ఆకాంక్షించారు. స్థానిక ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి ఎల్ వి ఆర్ షాపింగ్ మాల్ ను సందర్శించారు.నేహా శెట్టి రాకతో రహదారి సందడిగా మారింది.ప్రేక్షకులు ఆమెను చూసేందుకు ఎగాబడ్డారు. ఆమెతో సెల్ఫీలు దిగెందుకు పోటీపడ్డారు.





## కన్నీళ్లతో మెట్లెక్కానంటూ.. గుర్తు చేసుకున్న మాజీ మంత్రి సబిత

**హైదరాబాద్, మే 06(ప్రజాక్షేత్రం):** ఓబులాపురం మైనింగ్ కేసులో తనను నిర్దోషిగా సీబీఐ కోర్టు ప్రకటించడం పట్ల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఆమెను సీబీఐ కోర్టు నిర్ధోషిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్లో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. తనను నిర్దోషిగా ప్రకటించిన కోర్టుకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. 12 ఏళ్ల పాటు ఈ కేసులో న్యాయం కోసం పోరాటం చేశానన్నారు. ఈ సందర్భంగా పలు అవమానాలు సైతం తాను ఎదుర్కొన్నానని ఆమె గుర్తు చేసుకున్నారు. తనను చాలా మంది అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆ సమయంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఓబులాపురం మైనింగ్ కేసు నమోదయిన అనంతరం ఇదే సీబీఐ కోర్టుకు తాను కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కానని చెప్పారు. అయితే తనకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందన్నారు. తనపై రాజకీయంగా ఎన్నో ఆరోపణలు చేశారన్నారు. తాను అవినీతి చేశానని... జైలుకు వెళ్తానంటూ హేళన సైతం చేశారన్నారు.ఇటువంటి నేపథ్యంలో తాను నిర్దోషినంటూ ప్రకటించడంతో కోర్టుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంచలనం సృష్టించిన అనంతపురం జిల్లా ఓబులాపురం మైనింగ్ కేసుకు సంబంధించి సీబీఐ కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. ఐదుగురు నిందితులను ఇప్పటికే దోషులుగా తేల్చుతూ వారికి శిక్షలు సైతం కోర్టు ఖరారు చేసింది. ఏ1 శ్రీనివాస్రెడ్డితో పాటు ఈ కేసులో కీలక నిందితుడి ఏ2 మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడు ఏళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఇక ఈ కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డితోపాటు ఐఏఎస్ కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. దాదాపు 14 ఏళ్లపాటు ఈ కేసును సీబీఐ కోర్టు విచారించింది.



## నత్త నడకన కొనుగోలు కేంద్రాలు

**మాక్లూర్,మే 06(ప్రజాక్షేత్రం):**

వర్షాలకు తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.మంగళవారం మాక్లూర్ మండల పరిసరాల లో రైతులు అరబోసిన వడ్లను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు 90రోజుల పాటు పండించిన పంటను కొనకుండా కాలక్షేపం చేస్తున్న ప్రభుత్వం రైతుల ఉసురు తగులుతుందని ప్రభుత్వం కేవలం హైదరాబాదులో జరుగుతున్న అందాల భామల పోటీలపై మాత్రమే దృష్టి పెట్టిందని రైతు సమస్యలపై వడ్ల కొనుగోలు పై కొంచెం కూడా దృష్టి సారించలేదని రైతులకు వడ్ల కల్లాలు లేక, తూకం చేసిన ధాన్యం రోజులపాటు రోడ్లపై ఉండడంతో రైతులు నానావస్థలు పడుతున్నారని సరిగా హామాలిలు లేక త్రివ జాప్యం జరుగుతుంది అని తక్షణమే తూకం చేసిన ధాన్యం ను రైస్ మిల్లకు తరలించాలని అధికారులు కూడా సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రైతులతో కలిసి కలెక్టర్ రేట్ ముట్టడికి పిలుపునిస్తామని ఆ తరువాత జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఇది రైతుల తరపున హెచ్చరిక అని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకుడు నూతల శ్రీనివాస్,బిజెపి మండల అధ్యక్షురాలు గంగోని మమత రాజేశ్వర్,బిజెపి మండల కార్యదర్శి రమేష్ నాయక్,సురేష్ నాయక్,గంగోని సంతోష్,గంగోని వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య

**చౌటుప్పల్,మే 06 (ప్రజాక్షేత్రం):**చౌటుప్పల్ మండలం మసీదుగూడెం,పెద్ద కొండూరు,గ్రామంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకుని,ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మార్కెట్ నిర్వాహకులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,డైరెక్టర్లు కాటపల్లి నవీన్ గౌడ్ బోయ వెంకట్ ,పబ్బు శ్రీకాంత్ గౌడ్,గౌస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చౌటుప్పల్,మే 06(ప్రజాక్షేత్రం):**చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఉన్న లక్కారం క్యాంప్ ఆఫీస్ దగ్గర మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు కు అనగా టౌన్ లో మరియు తంగడపల్లి, లక్కారం,లింగోజిగూడెం,లింగారెడ్డిగూడెం,వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినా 11 చెక్కులను ఈరోజు చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు మోగదాల రమేష్ గౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి, బొంగు జంగయ్య గౌడ్,కోయడ సైదులు గౌడ్,బాబా షరీఫ్, బత్తుల విప్లవ గౌడ్,అనుభయ్ కేతరాజు అచ్చయ్య,పందుల రాజేష్ గౌడ్,పూదరి నరసింహ, బండమీద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఊర చెరువులో పడి వ్యక్తి మృతి

**నిజామాబాద్,మే 06(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో ఉన్న ఊర చెరువులో ప్రమాదవశాత్తుపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.ఏపీ నుండి వచ్చి ఆలూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న ఆంధ్ర మేస్త్రి తోడేటి నర్సింహులు వయసు(30) నిన్న రాత్రి కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య గోదావరి కూతురు(12) కొడుకు (7) ఉన్నారు.





## ప్రభుత్వ వైఫల్యాలను నిలదీసి పార్టీ తరుపున ప్రజలకు అండగా ఉండండి కె కె రాజు

**విశాఖపట్నం,మే 06(ప్రజాక్షేత్రం ):**వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త మరియు జిల్లా అధ్యక్షులు కె కె రాజుమంగళవారం సీతమ్మధారలో గల క్యాంపు కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం పరిధిలోగల వార్డు కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు ,కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు,మరియు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీసి పార్టీ తరుపున ప్రజలకు అండగా ఉండాలని,అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,కార్పొరేటర్లు అల్లు శంకరరావు,సాడి పద్మారెడ్డి,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,కె.వి.యస్ శశికళ,మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి,పామోటి బాబ్జి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,పీలా వెంకట లక్ష్మి,పి.సునీత,నీలి రవి,దుప్పలపూడి శ్రీనివాసరావు,మాజీ డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన భువనగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

**వలిగొండ,మే 06(ప్రజాక్షేత్రం ):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ దేవత కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి,గ్రామ వాస్తవ్యుడు యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 60 వేల 116 రూపాయలను కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సిఎన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అరూరు గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ యాదవ్ మోహన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోలేపాక యాదయ్య,మాజీ సర్పంచ్ పోలిపాక సమ్మయ్య, మాజీ




ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య,బండారి నరసింహా రెడ్డి,జక్కిడి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ పై వ్యూహాత్మక ఎత్తుగడలతో మోడీ ఎస్కాలేషన్ ల్యాడర్ అనే చాణక్య నీతిని ప్రయోగిస్తున్నాడా?









పహాల్గం దాడి దుర్ఘటన తర్వాత పాకిస్తాన్ కు ఒంటిమీద కునుకు లేకుండా పోయింది. భారత దేశం తదుపరి ఏ చర్యలు చేపట్టబోతుంది. అన్న అంశంలో కీలకమైన విషయాలలో పాకిస్తాన్ ఒక అంచనాకు వచ్చి ఉంది. ఉరి సంఘటన జరిగిన తర్వాత మనం సర్జికల్ స్ట్రైక్ చేసాం. జమ్మూ కాశ్మీర్ బార్డర్ గుండా పాకిస్తాన్ లోనికి 25 కిలోమీటర్లు లోపలికి వెళ్లి వచ్చాం. ఆ తర్వాత పహల్గాం దుర్ఘటన జరిగింది దీనికి మూల సూత్రధారులు మేమే అనీ లస్కరే తోయిబా అనే ఉగ్రవాద సంస్థ పాకిస్తాన్ కేంద్రంగా ప్రకటించుకుంది. భారతదేశం గతంలో పాకిస్తాన్ లోని బాలాకోట్ వరకు మన భద్రత బలగాలు సర్జికల్ స్ట్రైక్ కోసం వెళ్లి వచ్చాయి. గతంలో భారతదేశం చేసినటువంటి దాడులన్నింటినీ పాకిస్తాన్ క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారత దేశాన్ని అంచనా వేస్తుంది. అనడంలో ఎలాంటి సందేహమే లేదు. ఈసారి పహాల్గం దుర్ఘటన తర్వాత భారతదేశం మహా చేస్తే ఏం చేయవచ్చు. గతంలో కంటే ఎక్కువగా సర్జికల్ స్ట్రైక్ దాడులు చేయవచ్చు. ఒకవేళ భారత్ కనక అలాంటి దాడులు చేస్తే మేము ఖండిస్తాం. ప్రపంచ దేశాల ముందు భారత్ ను దోషిగా నిలబెట్టి సానుభూతిని దక్కించుకుంటాం. అనే విధంగా పాకిస్తాన్ వ్యవహరిస్తుంది. ఇదే ఆలోచన ధోరణిలో పాకిస్తాన్ ఉన్నట్టు మనకు అనిపిస్తుంది. పాకిస్తాన్ లోని అతి తెలివి పరులైన వ్యూహకర్తలు, సర్జికల్ స్ట్రైక్, కోసం ల్యాండ్ ఆర్మీ ఉపయోగపడింది. బాలా కోట్ కు వచ్చేటప్పటికి ఎయిర్ ఫోర్స్ పనిచేసింది. కాబట్టి ఈసారి దాడి నేవీ నుండి రావచ్చు. ఇలాంటి అంచనాలను వేసుకొని మోడీ ఏం చేస్తాడనే ఒక అంచనా తో ఉన్నారు. కానీ మన ప్రధాని నరేంద్ర మోడీ వీళ్లు ఊహించినట్టు ఏమీ చేయలేదు. నిజానికి పహల్గం వంటి సంఘటన జరిగే అవకాశం ఉంది. ఈ సంఘటన కాకపోతే ఇంకొక సంఘటన జరుగుతుంది. ఈ సంఘటనలకు మనం ప్రతి స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని మోడీ 2015 _16 లోనే గుర్తించారు. 2015 వ సంవత్సరం లోనూ ఆయన ఆఫ్ఘనిస్తాన్ కో ఇంకొక దేశానికో వెళ్తున్న సమయంలో హఠాత్తుగా పాకిస్థాన్ లో తన ప్రయాణిస్తున్న ఏరోప్లేన్ ను దింపి అప్పటి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో జరుగుతున్న పెళ్లికి వెళ్లి యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. ఆ సమయంలో ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపాడు. కానీ ఆ తర్వాత నరేంద్ర మోడీకి అర్థమయింది ఏమిటంటే? పాకిస్తాన్ కు శాంతిని స్థాపించడం ఇష్టం లేదు. ఇరుగుపొరుగు వారితో సుఖంగా జీవించడం అనే అలవాటు లేదు. ఈ దోరనులే మనల్ని మళ్లీ మళ్లీ దెబ్బతీస్తుందని గ్రహించాడు. దీన్ని ఊహించి దాదాపు ఆయన 2017 _18 లో ఒక స్టేట్మెంట్ ఇచ్చాడు. ఆ స్టేట్మెంట్ ను విన్న అందరూ కూడా మోడీ హైపర్ గా మాట్లాడుతాడు కాబట్టే అలాంటి స్టేట్మెంట్ ఇచ్చాడు అని అనుకున్నారు. మోడీ ఆ సందర్భంలో ఏమి అన్నాడంటే నీరు, రక్తం కలిసి ఎప్పటికీ పారలేవు అన్నాడు. ఈ ప్రకటన అప్పట్లో చాలా న్యూస్ పేపర్లలో వచ్చింది. ఈ ప్రకటనను ఎవరు విశ్లేషించేందుకు ప్రయత్నించలేదు. నీరు ,రక్తం కలిసి ప్రవహించలేవు అని ఎప్పుడైతే 2016, _17 ప్రాంతంలో అన్నాడో ఆనాటి నుండి పాకిస్తాన్ కు భారతదేశం నుండి వెళ్లేటటువంటి సింధు జలాలను ఏ రకంగా మళ్ళించాలి. పాకిస్తాన్ ను ఏ రకంగా దాహంతో కొట్టుమిట్టాడేటట్టు చెయ్యాలి? అనే వ్యూహాన్ని రచించడం మొదలైంది. అందులో భాగంగానే సింధూ నది ఒప్పందం లో ఉన్నటువంటి కొన్ని లొసగులను ఆయన ఉపయోగించుకున్నాడు. వాస్తవానికి సింధూ నది ఒప్పందం 1950 నుండి చర్చలు ప్రారంభమై 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వం దాని జోక్యంతో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం మొత్తం 6 నదులలో ఉన్నటువంటి నీరు 80% నీళ్లను పాకిస్థాన్ కు 20% నీళ్లను భారతదేశానికి కేటాయించాలని ఒప్పందం చేసుకున్నాయి. ఇది చాలా అన్యాయం అనీ 1960 లోనే పార్లమెంటులో విపక్షాలు గొంతెత్తి నెహ్రూను విమర్శించాయి. స్వపాక్ష పార్టీ కాంగ్రెస్ కు చెందిన పార్లమెంట్ సభ్యులు కూడా నెహ్రూను తూర్పారపాట్టారు. నెహ్రూ వీరందరికీ పార్లమెంటులో సమాధానం ఇస్తూ పాకిస్తాన్ తో మనం ఈ రకంగా ఉదారంగా ఉన్నట్లయితే, సఖ్యతగా వ్యవహరించినట్లయితే వాళ్ల మనసు మారుతుంది. మనతో కలిసి మెలసి జీవిస్తారని చెప్పి అందరికీ నచ్చ చెప్పాడు. అప్పట్లో విపక్షానికి సంఖ్యాబలం లేకపోవడం వల్ల తల వగ్గాల్సి వచ్చింది. మొత్తం మీద ఈ ఒప్పందం తర్వాత నిశితంగా పరిశీలించినట్లయితే ఎక్కువ జలాలు పాకిస్థాన్ కు వెళుతున్నాయి. మనకు 20 శాతం నీటి వాటలో నీటిని నిల్వ చేసుకోవడానికి మనం కట్టాల్సిన బ్యారేజీలు కట్టకోకపోవడం మన దురదృష్టం. దీంతో పాకిస్తాన్ ఎక్కువగా సింధూ నది జలాలను ఉపయోగిస్తూ వచ్చింది .పాకిస్తాన్ తో మనకు 1965 ,1971 లలో జరిగిన యుద్ధాలలో గాని సియాచిన్ యుద్ధంలో గాని, కార్గిల్ యుద్ధ సమయంలో కానీ ఏ యుద్ధం జరిగిన సింధు జలాల ఒప్పందాన్ని ముట్టుకోలేదు. అయితే సింధూ నది ఒడంబడికలో కొన్ని లోపాలు ఉన్నాయి. భారతదేశం ఏ ప్రాజెక్టును అయినా ప్రవహించే వాటర్ మీద హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టును కట్టుకోవచ్చు. మనం అదే విధంగా తావీ నది తీర ప్రాంతంలో రివర్ పై ప్రాజెక్టును కట్టుకోవచ్చు. ఇలాంటి సదుపాయాలు ఉన్నాయి. ఈ సదుపాయాలపై పాకిస్తాన్ కు చెందిన ఇరిగేషన్ నిపుణుల కమిటీ వచ్చి ఇన్స్పెక్షన్ చేసి సంతకం చేసి వెళ్తుంది. ఆ తర్వాత పాకిస్తాన్ కు ఇష్టం వచ్చి ఆమోదిస్తేనే ఆమోదం ముద్ర వేసినట్టు అవుతుంది.

మనదేశంలో జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో ఏ ప్రాజెక్టు కట్టిన ఇదే తంతు కానీ సింధూ నదిపై పాకిస్తాన్ ఏ ప్రాజెక్టును కట్టిన మనం పాకిస్తాన్ లోకి వెళ్లే అవకాశం లేదు. ఆ అవసరం కూడా మనకు లేదు. నది యొక్క దిగువ భాగంలో ఉన్నటువంటి దేశం కాబట్టి మనకు అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు. మనకు అన్యాయం జరుగుతుంది అని అడగడానికి కూడా వీలు లేదు. చట్టాన్ని అలా రూపొందించుకున్నారు. అయితే మోడీ ప్రపంచ బ్యాంకుకు చెందినటువంటి అధికారులను పాకిస్తాన్ కు చెందిన అధికారులను పిలిపించి రావి, సట్లెజ్, తావి, చీనాబ్, జీలం నదులలో కడుతున్నటువంటి అన్ని ప్రాజెక్టులను చూపించి వాళ్ళ నుంచి సంతకాలు తీసుకున్నారు. జమ్మూలో ఉన్నటువంటి తావి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఏదైతే ఉందో దాన్ని కూడా పాకిస్తాన్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన పాకిస్తాన్ నిపుణులు సందర్శించి సంతకాలు పెట్టారు. ఇవన్నీ రెడీ అయి ఉన్న తర్వాత ఇప్పుడు నీళ్లను నెమ్మది, నెమ్మదిగా రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ను ఒక స్థాయికి తీసుకువచ్చింది. మనం కొంత వరకు నీటిని నిల్వ చేసుకోవచ్చు. తావి,నది అనేది జీలం నది యొక్క ఉపనది తావి నది నీళ్లను మనం వడినట్లయితే జీలం నది యొక్క ప్రవాహంపై ప్రభావం చూపుతుంది.అదేవిధంగా కిషన్ గంగా మీద ఒక పెద్ద హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు కడుతున్నారు. దీని నీరు జీలం నది నీటితో కలుస్తుంది. కాబట్టి కిషన్ గంగా మీద కడుతున్నటువంటి ప్రాజెక్టు ఏదైతే ఉందో ఆ నీటిని డైవర్ట్ చేసేందుకు దాదాపు 18 నుండి 19 కిలోమీటర్ల పొడవు అయినటువంటి విశాలమైన సొరంగాన్ని మోడీ ప్రభుత్వం ఈ మధ్యనే కట్టించి ఉంచింది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ లో ఉన్న నదులపై ఈ పనులన్నీ జరుగుతూ వచ్చాయి. పాకిస్తాన్ యొక్క అతి నమ్మకం ఏమిటంటే? భారత్ పాకిస్థాన్ కు ఎప్పటికీ నీటిని ఆపలేదు .అనే భరోసాతో ఉంది.

మోడీ పాకిస్తాన్ తో చదరంగం ఆడాలనుకున్నాడు. కాబట్టే సింధూ నది జలాలపై ఉక్కు పాదాన్ని మోపాడు. ఇక్కడే పాకిస్తాన్ భారత్ ను అంచనా వేయలేక పోయింది. మోడీ నేవీతోనో, ఆర్మీతోనో, వైమానిక దాడులతో విరుచుకుపడతాడు అనుకుంది. కానీ సింధూ నది జలాలపై చావు దెబ్బ కొడతాడని పాకిస్తాన్ ఊహించలేకపోయింది. మోడీ ఆ దిశగా పావులు కదిపి అడుగులు వేస్తాడని కూడా పాకిస్తాన్ ఊహించలేకపోయింది. చీనాబ్ నదిపై 60 హైడల్ ప్రాజెక్టులు ఉన్నాయి. బులర్ లేక్ అనేది శ్రీనగర్ దగ్గర కాశ్మీర్ లోయ లో ఉంటుంది. ఈ లేక్ లో నావిగేషన్ ప్రాజెక్టును కట్టారు. ఈ పత్రాలు అన్నింటి పై పాకిస్తాన్ సంతకాలు చేసినట్టు అనుమతి కూడా ఉంది. అయితే వీటివల్ల సింధు నది జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడం వల్ల కొన్ని స్వల్పకాలిక, మధ్య కాలిక, దీర్ఘకాలిక దెబ్బలను కొట్టవచ్చు. దీంతో పాకిస్తాన్ కు మోడీ చేసిన పని అర్థమయింది. దీన్ని కనుక రద్దు చేస్తే మా దేశం మీద యుద్ధం ప్రకటించినట్టే అని పాకిస్తాన్ భావిస్తుంది. కానీ ఇప్పటివరకు పాకిస్తాన్ నుంచి ఎలాంటి కవ్వింపు చర్యలు లేవు. పాకిస్తాన్ కు ప్రస్తుతం యుద్ధం చేసే పరిస్థితి లేదు. ఎందుకంటే ఎస్కాలేషన్ లాడర్ అనే చాణక్య నీతిని మోడీ ప్రయోగించాడు. అంటే దీని అర్థం ఏమిటంటే నేనొక దెబ్బ కొడితే నీ ఒక్క దెబ్బ అన్నట్టు వ్యవహరించే ధోరణినే ఎస్కాలేషన్ లాడర్ అంటారు. ఎస్కాలేషన్ లాడర్ విషయంలో పాకిస్తాన్ కు ఎంత దూరం వెళ్లవలసినది స్పష్టత లేదు. మోడీ కొట్టినటువంటి దెబ్బతో పాకిస్తాన్ ఇప్పుడు గింగిరాలు తిరుగుతుంది. ఈ ప్రాజెక్టు వల్ల పాకిస్తాన్ లో నీటి లభ్యత తగ్గుతుంది. పాకిస్తాన్ లోపల సింధూ నది నుండి పంజాబ్ కు మధ్య నీటి లభ్యత విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ చర్యతోటి అటు పంజాబ్ మరియు సింధు ప్రాంతాలలో ఉన్న ప్రజలు నీటిని ఉపయోగించుకోలేరు. పాకిస్తాన్ మేము ఇప్పుడు ప్రపంచ బ్యాంకు దగ్గరికి వెళ్తాము అని బుకాయిస్తుంది. కానీ ప్రపంచ బ్యాంకు రెండు పక్షాలు వస్తే తప్ప మధ్యవర్తిత్వం వహించదు. భారతదేశము ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రపంచ బ్యాంకు దగ్గరికి వెళ్ళదు. కాబట్టి పాకిస్తాన్ ను పూర్తిగా నరేంద్ర మోడీ పీక నొక్కేయడం జరిగింది. పాకిస్తాన్ కి వెళ్లే నీళ్లన్నీ జమ్మూ కాశ్మీర్ నుండి వెళ్తాయి. అక్కడి నుండి పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోకి అక్కడి నుండి పాకిస్తాన్ లో ఉన్న పంజాబ్, సింధు మిగతా మిగతా, ప్రాంతాలకు వెళ్తాయి. ఇక్కడే మనం సింధు నది జలాల పీక నొక్కేసరికి పాకిస్తాన్ కు దిమ్మతిరిగింది. ఇవన్నీ కాకుండా యుద్ధం కూడా జరిగేతే పాక్ పని అయిపోయినట్టే అని పాకిస్తాన్ ఇప్పుడు ఆలోచిస్తుంది. నేవీ వస్తుందా? ఆర్మీ వస్తుందా? వైమానిక దళం వస్తుందా? లేకపోతే ఏకకాలంలో మూడు కలిసి దాడి చేస్తాయా? అసలు ఎంత మేరకు భారత్ పాకిస్తాన్ లోకి చొచ్చుకు వస్తుంది. ఇటువంటి అనేక అంశాలను పాకిస్తాన్ అంచనా వేయలేక పోతుంది. మేం తదుపరి ఏమి చర్యలు తీసుకోవాలి? మోడీ దాడి చేయనంత కాలం పాకిస్తాన్ వాళ్లు ముందుగా దాడి చెయ్యరూ అలా అని ఊరుకున్నట్లయితే సింధు జలాల విషయంలో మోడీ మొత్తం గేమ్ ను మార్చి వేశాడు. మోడీ దాడి చేసిన పాకిస్తాన్ కే నష్టం .పాకిస్తాన్ ముందుగా దాడి చేసిన పాకిస్తాన్ కె నష్టం. ఒకవేళ భారత్ దాడి చేసిన పాకిస్తాన్ 5 నుండి 6 రోజులకు మించి యుద్ధం చేసే పరిస్థితి లేదు. అన్ని రకాలుగా పరిస్థితులను బేరీజు వేచి చూసిన పాకిస్తాన్ ను దిగ్బంధనం చేయడం జరిగింది. ప్రతినెల 15000 వేల మంది పాకిస్తాన్ కు చెందిన రోగులు భారతదేశంలోని చికిత్సకు వచ్చేవారు. ఈ ప్రక్రియ ఇప్పుడు ఆగిపోయింది. లేకపోతే వాళ్లు దుబాయ్ కో థాయిలాండ్ కో వెళ్లి చికిత్స పొందాల్సి ఉంటుంది. కానీ అంత ఖర్చు భరించలేరు.

వీటన్నిటిని ఆపడం వల్ల పాకిస్తాన్ కు ఒక్కొక్క దెబ్బ తగులుతూ వచ్చింది. ఆ దెబ్బల యొక్క ప్రభావం ఎంత ఉంటుంది. ఏమీ అని అంచనా వేయలేకపోయింది? అంచన వేసే లోపే ఇంకొక దెబ్బ తగులుతూ వచ్చింది. అన్నింటికన్నా ప్రధానమైంది. సింధూ నది జలాలు ఈ జలాల కోసం సైనిక చర్య జరుగుతుంది. సైనిక చర్య భారత్ కోరుకున్న సమయంలో, కోరుకున్న విధంగా జరుగుతుంది. ఏ రకంగా దాడి చేయాలన్నది సైన్యం నిర్ణయిస్తుంది. కానీ పాకిస్తాన్ ఇప్పుడు అన్ని వైపుల నుంచి అష్టదిగ్బంధనంలో కూరుకుపోయింది. మోడీ ఇలాంటి వ్యూహాన్ని అమలు పరుస్తాడని పాపం పాకిస్తాన్ ఊహించలేకపోయింది. అందుకే ఈ దేశంలో ఉన్నటువంటి పాకిస్తాన్ భక్తులు వీళ్ళు పాకిస్తాన్ పై దాడి చేయి, పాకిస్తాన్ ను ఆక్రమించు అని ఇంత మటుకు ఎప్పుడు అననాటువంటి పార్టీలు ఈసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేశాయి. ఈ విషయంలో నరేంద్ర మోడీ తప్పటడుగులు వేస్తే దాన్ని ఉపయోగించుకోవాలని ఆయా పార్టీల ఎత్తుగడ. కానీ నరేంద్ర మోడీ సారథ్యంలో మన భారత సైన్యం వ్యూహాత్మకంగా అడుగులు వేసి గుణపాఠం చెప్పడం కాయం గా కనిపిస్తుంది. మనం ఎంచుకున్న పద్ధతిలో ,మనం కోరుకున్న పద్ధతిలోనే జరుగుతుంది. పాకిస్తాన్ కావచ్చు ప్రపంచంలో వేరే దేశం కావచ్చు ఆయా దేశాలు కోరుకున్నట్టుగా జరగదు. కాబట్టి ఇప్పుడు పాకిస్తాన్ పరిస్థితి ఆడక త్తెరలో పోకచక్కలాగా తయారయ్యింది. అటు ఆఫ్ఘనిస్తాన్ నుండి దాడి, ఇటు బాలు చిస్తాన్ తిరుగుబాటు, ఇటు భారతదేశంలో ఉద్రిక్తతలు ఈ పరిస్థితుల్లో పాకిస్తాన్ తన సైన్యాన్ని మూడు వైపులా నిలిపిన సైనిక నష్టం జరుగుతుంది. పాలు చోట్ల పాకిస్తాన్ సైన్యం తన స్థావరాలను వదిలి పారిపోతుంది. వీటన్నింటిని మించి ఏం జరుగుతుందో తెలియకుండా సింధు నది జలాల ఒప్పందాన్ని మోడీ 2015 _ 16 నుండి ఈ ఒప్పందంపై ఆలోచించడం మొదలు పెట్టాక పాకిస్తాన్ అతలాకుతలమైంది. సింధూ నది జలాల నిలిపివేత దెబ్బతో పాకిస్తాన్ కు దిమ్మ తిరిగింది. ముందు గా పాకిస్తాన్ తక్షణ కర్తవ్యం పాకిస్తాన్ ప్రజల దాహార్తిని తీర్చాలి. అయితే నీళ్లను పాకిస్తాన్ హెలిక్యాప్టర్ లోను, విమానాలలోనూ, రైల్వే ట్యాంకర్లలోను పాకిస్థాన్ కు తెచ్చే పరిస్థితి లేదు. కాబట్టి ఇదే పరిస్థితి కొనసాగితే పాకిస్తాన్ సరెండర్ కాక తప్పదు.

**సర్వేజనా సుఖినోభవంతు.**
**భారత్ మాతాకీ జై**
**జై జై భారత్ జై భారత్.**

**డా.జి. భాస్కర్ యాదవ్**
**అసిస్టెంట్. ప్రొఫెసర్ఉ**
**స్మానియా విశ్వవిద్యాలయం.**





# కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడతా

- గులాబీ శ్రేణులకు కేసీఆర్ అండ
- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

**గోపాల్ పేట మే 06(ప్రజాక్షేత్రం):** గోపాల్ పేట మండలం, తాడిపర్తి గ్రామానికి చెందిన, కార్యకర్త అడ్డాకుల.రవీంద్ర ఇటీవల ప్రమాదానికి గురై మరణించారు. నిరంజన్ రెడ్డి వారి కుటుంబానికి మాట ఇచ్చిన ప్రకారం పార్టీ భీమా చెక్ వారి సతీమణి అడ్డాకుల అంజలికి తాడిపర్తిలోని వారి ఇంటికి వెళ్లి అందించి మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు ఆపద వస్తే అరనిముషములో వాలిపోతాను అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు కార్యకర్తల సంక్షేమం కోసం కెసిఆర్ జీవిత భీమ కల్పించారని, గతములో రైతు భీమా ద్వారా మరణించిన రైతు కుటుంబాలకు 5రోజులలో 5లక్షల రూపాయలు అందించిన ఘనత, కళ్యాణ లక్ష్మితో పేదింటి ఆడపిల్లలకు అందించిన ఘనత కెసిఆర్ కిట్టు ద్వారా బాలింతలకు 13000వేల రూపాయలు అందించిన ఘనత ఈ దేశ చరిత్రలో కెసిఆర్ ది అని కొనియాడారు. అన్నింటికంటే పేద కార్యకర్తలకు ప్రమాదం జరిగి చనిపోతే 2లక్షల భీమా ఇచ్చి కెసిఆర్ అదుకున్నారని అన్నారు. నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు 24గంటలు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, మాజీ ఎంపిపి సంధ్య తిరుపతయ్య, మన్యనాయక్, చంద్రశేఖర్, కృష్ణయ్య, శంకరయ్య, మోహన్, వనం రాములు, పెద్దింటి వెంకటేష్, వడ్డే రమేష్, చిట్యాల రాము, నాగరాజు, శివ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ జోన్ 3, 16వ వార్డులో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం

**విశాఖపట్నం,మే 06(ప్రజాక్షేత్రం):** జీవీఎంసీ జోన్ 3 పరిధిలోని 16వ వార్డులో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టడమే కాకుండా అంతస్తులు మీద అంతస్తులు అనుమతులు లేకుండా రెండు బిల్డింగులు నిర్మిస్తున్న సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది.దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.జీవీఎంస పరిధిలోని 16వ వార్డులో ఉన్న కె ఆర్ ఎం కాలనీలో జీవీఎంసీ అనుమతులు తీసుకోకుండా అంతస్తు మీద అంతస్తులు కడుతూ భవన నిర్మాణాలు జరుగుతున్నాయి.ఈ విషయం స్థానిక సచివాలయం టౌన్ ప్లానింగ్ సిబ్బందికి తెలిసిన వారు పట్టించుకోవడం లేదు. జోన్ 3 టౌన్ ప్లానింగ్ పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతంపై అధికారులు దృష్టి సారించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.నిర్మాణం చేపడుతున్న బిల్డర్లు విషయం టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసే అక్రమ నిర్మాణం సాగుతోందని స్థానికులు అంటున్నారు.కేవలం నామమాత్రపు అనుమతులు తీసుకుని దానిని సాకుగా చూపించుకుని నిర్మిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులకు వాటాలు పడేస్తున్నారు. దీనికి వారు తోక ఊపుకుంటూ బిల్డర్లు చెప్పినట్లుగా తలాడిస్తున్నారు.ఆఖరికి సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ కూడా ఈ తరహా వసూళ్లకు పాల్పడుతుండడంతో ఉన్నతాధికారులకు తెలియకుండా పోతుంది. ప్రస్తుతం కె ఆర్ ఎం కాలనీలో నిర్మిస్తున్న రెండు భవనాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వలిగొండ,మే 6(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలతో ఆశా డే రివ్యూ నిర్వహించారు. సిజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎన్సిడి స్కానింగ్ మరియు గర్భిణి స్త్రీల నమోదు ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీలు జరగవలెనని ఆదేశించారు. ఎండాకాలంలో ప్రజలకు వడదెబ్బకు గురికాకుండా ఉండటానికి వారికి తగిన సూచనలు ఓ,ఆర్,ఎస్ ,ప్యాకెట్లు వారికి అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవి, అనురాధ,రమేష్,ప్రవీణ్, సూపర్వైజర్ రేణుక,హెల్త్ అసిస్టెంట్లు,ఆశా లు తదితరులు పాల్గొన్నారు.



# జోగులాంబ సన్నిధిలో అసెంబ్లీ స్పీకర్

**అలంపూర్ టౌన్ మే 06(ప్రజాక్షేత్రం):** ఐదో శక్తి పీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈఓ, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి హారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ విశిష్టతను వివరించి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఈవో పురేందర్ పాలక మండలి చైర్మన్ శేష వస్త్రంతో సత్కరించారు. అంతకు ముందు హరిత టూరిజం హోటల్లో జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు స్థానిక ఎమ్మెల్యే విజయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.



# గ్రామానికో భూ భారతి వాలంటీర్

- లీఫ్స్ అధ్యక్షులు భూమి సునీల్
- రైతులకే వాలంటీర్ గా అవకాశం
- ఆసక్తి ఉన్నవారు వివరాలు పంపాలని సూచన

**తెలంగాణ బ్యూరో మే 06(ప్రజాక్షేత్రం):** భూ సమస్యలపై రైతులకు సహాయం చేసేందుకు ప్రతి గ్రామానికి ఒక భూ భారతి వాలంటీర్‌ను నియమించనున్నామని లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్) సంస్థ అధ్యక్షుడు భూమి సునీల్ తెలిపారు. రైతులకు భూ భారతి చట్టాన్ని చుట్టం చెయ్యడానికి లీఫ్స్ సంస్థ ప్రయత్నం చేస్తుందని.. ఇందుకోసం ప్రతి గ్రామానికి భూ భారతి వాలంటీర్‌ను నియమించాలని నిర్ణయించామన్నారు. రైతులకు భూమి ఉంటే చాలదని.. అది రికార్డులకు ఎక్కాలని, పట్టా పాసుపుస్తకం ఉండాలని స్పష్టం చేశారు. అప్పుడే ఆ భూమిపై రైతులకు హక్కులు ఉంటాయని చెప్పారు. ప్రభుత్వం నుండి ఏదైనా లబ్ది పొందగలిగే అవకాశం వారికి ఉంటుందన్నారు. భూమి ఉన్న వారి వివరాలను రికార్డుకు ఎక్కించి పాసుపుస్తకాలు ఇచ్చే చట్టం భూభారతి అని గుర్తు చేశారు. పుస్తకం ఉండి రికార్డుల్లో తప్పులున్నా, పాసుపుస్తకంలో తప్పులు ఉన్నా ఈ చట్టం క్రింది సరిచేసుకోవచ్చని తెలిపారు. సాదాబైనామాలకు పట్టా పొందవచ్చని..ఇంత కీలకమైన చట్టం ప్రతి రైతుకు తెలియాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అందుకోసం ప్రతి గ్రామంలో ఒక రైతుకు ఈ చట్టంపై శిక్షణ ఇచ్చి వారిని భూ భారతి వాలంటీర్ గా తయారు చెయ్యాలని లీఫ్స్ సంస్థ సంకల్పించిందన్నారు. ఈ భూభారతి వాలంటీర్ల ద్వారా ఆ గ్రామంలోని రైతులకు భూభారతి చట్టంపై సలహాలు సూచనలు అందేలా చెయ్యాలనేది లీఫ్స్ సంస్థ లక్ష్యం అని తెలిపారు.

**మీరు భూభారతి వాలంటీర్ గా పనిచేయాలంటే..!**

భూభారతి వాలంటీర్ గా గ్రామాల్లో పని చెయ్యాలనుకుంటున్న రైతులు వారి వివరాలను ఈ క్రింది చిరునామాకు పోస్ట్ చేయాలని భూమి సునీల్ సూచించారు. భూభారతి వాలంటీర్ గా ఉండాలకునేవారు విధిగా రైతు అయ్యి ఉండాలని, గ్రామంలో నివాసం ఉండాలని, చదవడం వ్రాయడం వచ్చి ఉండాలని తెలిపారు.



తోటి రైతులకు సహాయం చెయ్యాలనే తపన ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న వారు తమ పేరు, వృత్తి, రెవిన్యూ గ్రామం పేరు, పంచాయతీ పేరు, మండలం, జిల్లా పేరు, వారి ఫోన్ నెంబర్ వివరాలు పంపించాలని సూచించారు. వివరాలను భూమి సునీల్ , లీఫ్స్ సంస్థ అధ్యక్షులు, 1213484/9/A..2వ అంతస్తు, నాగార్జున నగర్ రోడ్ నెంబర్ 2, బ్యాంకు ఆఫ్ బరోడా దగ్గర, తార్నాక, హైదరాబాద్ - 500007 చిరునామాకు పంపించాలని తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రతి గ్రామానికి చేరేలా చేయడంలో అందరు సహకరించాలని కోరారు.



# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు తర్వాత జాబితా నుంచి తొలగించారు

- వందలాది మందిని అనర్హులుగా పేర్కొనడంతో గందరగోళంలో బాధితులు
- పెంకుటిల్లు ఆర్‌సీసీగా నమోదు కావడంతో అధికారులు షాక్

**ఆదిలాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):** ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడత తుది జాబితా సిద్ధమై అర్హులకు మంజూరు పత్రాలు ఇవ్వడమే తరువాయి అని లబ్ధిదారులు ఆనందంగా ఉన్న తరుణంలో, వందలాది మందిని అనర్హులుగా పేర్కొనడంతో వారంతా ఒక్కసారిగా గందరగోళానికి గురవుతున్నారు. అధికారుల తప్పిదాలతో అర్హత ఉండి కూడా అనర్హులుగా మిగిలిపోతున్నామని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని బేల మండలం హేటికి చెందిన కమలాబాయి వితంతువు. కుమారుడు విలాస్, కోడలు సంగీత కూలి పనులు చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు. వారితో కలిసి పూరిపాకలోనే కమలాబాయి నివసిస్తోంది. ఆమె పేరుపై మొదటగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తుది విచారణను కూడా అధికారులు పూర్తిచేశారు.

**60 దాటిందని అనర్హులరాల**

అధికారులు కమలాబాయి నీకు ప్రభుత్వ ఇల్లు వచ్చిందని అధికారులు చెప్పడంతో పాక తొలగించి పక్కనే తడికలతో తాత్కాలికంగా గుడిసె నిర్మించుకున్నారు. ఆ పాక వద్దనే ముగ్గురు కుటుంబీకులు ఉన్న చిత్రమిది. తీరా ఇప్పుడు కమలాబాయి వయసు 60 దాటిందని దాని కారణంగా అనర్హురాలని అధికారులు చెప్పడంతో ఆ కుటుంబ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ముందే చెబితే తల్లిపేరు మీద కాకుండా భార్య పేరు మీద దరఖాస్తు చేసుకునేవాళ్లం కదా అని కుమారుడు విలాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

**స్లాబ్‌గా నమోదు**

ఆదిలాబాద్ పట్టణంలోని వార్డు నెం.2 పరిధిలో చిలుకూరి లక్ష్మీనగర్ కాలనీకి చెందిన దాసరి భూమక్క అనే మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అధికారులు తుది విచారణ కూడా పూర్తి చేశారు. పెంకుటింట్లో వర్షాకాలంలో పడుతున్న ఇబ్బందులు శాశ్వతంగా దూరమయ్యే రోజులు వచ్చాయని కుటుంబీకులు ఆనందపడ్డారు. తమ ఇల్లు ఆర్‌సీసీ స్లాబ్‌గా తప్పుగా నమోదు కావడంతో అనర్హులుగా ప్రకటించారు. దీంతో కుటుంబ సభ్యులంతా అవాక్కయ్యారు. క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేసిన అధికారులకు సైతం ఇదే పరిస్థితి ఎదురైంది. ఎందుకంటే ఆమె ఉండేది నిజానికి పెంకుటిల్లే. జీపీఎస్ విధానంతో ఫోటో తీసి పంపించగా ఇలా ఎలా వచ్చిందో అర్థంకావడం లేదు. ఇదే కాలనీకి చెందిన సాజెదాబేగంది కూడా సేమ్ ఇదే పరిస్థితి. వారిది పెంకుటిల్లు కూడా ఆర్‌సీసీ స్లాబ్‌గా నమోదైంది.

# బిడ్డలకు రూ.కోట్ల ఆస్తిని పంచి అనాథలుగా రేకుల షెడ్డులో అమ్మానాన్న!

- కన్న తల్లిదండ్రులను రేకుల షెడ్డులో వదిలేసిన కుమారులు
- ఆస్తి పంపకాలు అయిపోయిన తర్వాత పట్టించుకోవడం లేదు
- ప్రజావాణిలో వాపోయిన వృద్ధ దంపతులు



**హనుమకొండ మే 06(ప్రజాక్షేత్రం):** పిల్లలకు ఎలాంటి సమస్యలు రాకుండా, ప్రేమగా పెంచి ప్రయోజకులను చేసి సంపాదించిన కోట్లాది విలువైన ఆస్తులను ఆ తల్లిదండ్రులు పంచి పెట్టారు. రేపటినాడు తమకు ఎలాంటి అవసరం వచ్చినా చేరదీస్తారనే నమ్మకంతో ఉంటారు కన్నవారు. కానీ ఆస్తిని పంచిన తర్వాత ఆ వృద్ధ దంపతులను షెడ్డులో వదిలేశారు. ఆరోగ్య సమస్యలొచ్చినా పట్టించుకోవడం లేదు. ఈ దీన ఘటన హనుమకొండ జిల్లాలో చోటుచేసుకుంది. బాధితులు చెప్పిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రాంపూర్‌కు చెందిన చాందరాజు నారాయణ, శాంతమ్మకు ఐదుగురు సంతానం. ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. కుమార్తెలకు ఘనంగా వివాహాలు చేశారు. ఆ తర్వాత వారు కుమారులతో కలిసి ఉన్నారు. తమను వృద్ధాప్యంలో సాకుతారని, అవసరాలు తీరుస్తారని, మంచీచెడులు చూసుకుంటారని సంపాదించిన రూ.కోట్ల విలువైన 10 ఎకరలా వ్యవసాయ భూమితో పాటు ఇంటి స్థలాన్ని కుమారులిద్దరికీ సమానంగా పంచి ఇచ్చారు. కానీ ఆ నమ్మకమే వారి పాలిట శాపంగా మారింది. వారిని ప్రయోజకులను చేసిన అమ్మానాన్నలను బాగా చూసుకోవాల్సిన కుమారులు వారిని ఓ రేకుల షెడ్డులో ఉంచారు. అనారోగ్యంతో ఉన్న వారిని పట్టించుకోవడం లేదు. ఆసుపత్రులకు తీసుకెళ్లడం లేదు. అంత బోగాలు అనుభవించిన వారు ఇప్పుడు పింఛను తీసుకుంటూ దైనందిన జీవితాన్ని అనుభవిస్తున్నారు.

**ప్రజావాణిలో వాపోయిన తల్లిదండ్రులు**

కోట్ల రూపాయల ఆస్తులకు యజమానులై ఉండి ప్రస్తుతం రేకుల షెడ్డులో ఉంటూ పింఛన్‌పై ఆధారపడి బతకాల్సి వస్తుందని ఆ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసరాగా ఉండాలని అడిగితే దుర్భాషలాడుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. పింఛన్ డబ్బులు వస్తే వాటితో రోజులు వెళ్లదీస్తున్నామని చెప్పారు. పిల్లలకు పంచిన ఆస్తిలో తమకు కొంత వాటా ఇప్పించి న్యాయం చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ప్రావిణ్యను వేడుకున్నారు.

# మృతుడి మర్మాంగాలకు గాయాలు.. కుక్క వల్ల కాదు!

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అనుమానస్పద మరణం మిస్టరీ వీడింది. ఆదివారం దాసరి పవన్ అనే వ్యక్తి తన పెంపుడు కుక్క దాడి చేయడంతో మృతి చెందాడని వచ్చిన వార్తలు వెలువడ్డాయి. అయితే ఇది వాస్తవం కాదని తేలింది. ఈ ఘటనకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నగరంలోని మధురానగర్ లోని ఓ అపార్ట్ మెంట్ లో పవన్ కుమార్(35) అనే యువకుడు తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో మరణించి కనిపించాడు. అతను ఒక నగల దుకాణంలో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. పవన్ కుమార్ స్వస్థలం ఆంధ్ర ప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గుడివాడ. ఐదేళ్ల క్రితం భార్యతో విడాకులు తీసుకున్నప్పటి నుండి మధురానగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా నివసిస్తున్నాడు. ఒంటరితనాన్ని అధిగమించడం కోసం సైబీరియన్ హస్కీ జాతికి చెందిన ఒక కుక్కను అతడు ఎంతో ప్రేమతో పెంచుకుంటున్నాడు. ఆదివారం మధ్యాహ్నం.. పవన్ స్నేహితుడు సందీప్ అతని ఇంటికి వచ్చాడు. ఎన్నిసార్లు తలుపు కొట్టినా పవన్ తీయకపోవడంతో సందీప్‌కు అనుమానం వచ్చింది. దీంతో చుట్టుపక్కల వారితో కలిసి డోర్ పగలగొట్టి చూడగా, పవన్ కుమార్ రక్తపు మడుగులో చనిపోయి కనిపించాడు. పవన్ కుమార్ మర్మాంగాలను కుక్క కొరికినట్లుగా గాయాలున్నాయి. కుక్క నోటికి రక్తం కనిపించడంతో కుక్క దాడిలోనే అతను మృతిచెందినట్లుగా అనుమానించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం పంపించారు.

**అది అవాస్తవం : సీఐ**

పవన్ కుమార్ కుక్క దాడిలోనే మృతిచెందినట్లుగా వచ్చిన అనుమానాలు నిజం కాదని సీఐ మహ్మద్ షాకీర్ తెలిపారు. మృతుడు శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని.. అతడు ఆదివారం గుండెపోటు రావడంతోనే మృతి చెందినట్లు పోస్ట్ మార్టమ్ విషయం వెల్లడైందన్నారు. యజమాని పడిపోగానే అతడిని లేపేందుకు పెంపుడు కుక్క యత్నించేక్రమంలో మర్మాంగాలపై రక్కింది. దీంతో అక్కడ గాయాలయ్యాయని తెలిపారు. పోస్టుమార్టంలో పవన్ కుమార్ మరణానికి కారణాలు వెల్లడవ్వడంతో పాటు పెంపుడు కుక్క విశ్వాసం కూడా రుజువవ్వడం పట్ల నెటిజన్లు అభినందనలు తెలుపుతున్నారు.







# కొడుకును గుర్తు చేసుకుంటూ.. బాబు మోహన్ ఎమోషనల్

**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**

ఒకప్పుడు తన విలక్షణమైన నటన, భాషతో తెలుగు సినిమాపై శాశ్వత ముద్ర వేసిన ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ ఇప్పుడు సినిమాలు, రాజకీయాలకు దూరంగా జీవిస్తున్నారు. ఇటీవల ఓ మీడియా ఇంటర్వ్యూలో తన జీవితం, కెరీర్‌లోని వివిధ అంశాల గురించి బహిరంగంగా మాట్లాడారు. ఒకప్పుడు తాను రవీంద్ర భారతి వెలుపల నిలబడి, లోపల ప్రదర్శించబడిన నాటకాలను ఒకసారి చూడాలని కోరుకునేవాడిని, తరువాత ఆ వేదికపైనే తనకు చాలాసార్లు గౌరవం లభించిందన్నారు. తాను నేటి సీనియర్ స్టార్ హీరోలందరితో కలిసి నటించానని గుర్తుచేసుకున్నారు. వారు ఎల్లప్పుడూ తనను చాలా ప్రేమగా, గౌరవంగా చూసుకున్నారని వెల్లడించారు. ఇప్పుడు కూడా తాను ఎక్కడికి వెళ్ళినా వారు తనను హృదయపూర్వకంగా పలకరిస్తారని బాబు మోహన్ తెలిపారు. తాను కోట శ్రీనివాసరావుతో చాలా సినిమాల్లో నటించానని చెప్పి బాబు మోహన్ రేలంగి-రమణ రెడ్డి, అల్లు రామలింగయ్య-రావు గోపాల్ రావు ల ఐకానిక్ జంటల మాదిరిగానే తమ జంట కూడా గుర్తింపు పొందిందన్నారు. తాము దానిని మా అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తాను ఎవరినీ బాధపెట్టలేదన్న ఆయన ఎవరికీ క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని చెప్పారు. తొలినాళ్లలో తనను ప్రోత్సహించిన దర్శకులకు బాబు మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. తను కష్టాలను ఎదుర్కొన్నప్పుడు మొదట దేవునితో మాట్లాడతానని చెప్పారు. ''తన పెద్ద కొడుకు ప్రమాదంలో చనిపోయినప్పుడు, నేను దేవుడిని అడిగాను. 'నువ్వు ఇలా ఎందుకు చేసావు?' అప్పటి నుండి, నేను నా బాధ గురించి ఎవరితోనూ చెప్పలేదు. ఎందుకంటే, నిజంగా, కొడుకును కోల్పోవడం కంటే గొప్ప బాధ ఏముంటుంది?" అతను స్పష్టంగా భావోద్వేగానికి గురయ్యాడు.





## సీట్ల కోసం జాకెట్లు చింపుకున్న మహిళలు..

**గొడవ చూస్తూ ఎంజాయ్ చేస్తున్న ప్రయాణికులు**

**మక్తల్ మే 06(ప్రజాక్షేత్రం):**బస్సుల్లో పట్టుకున్న సీట్ల కోసం మహిళలు చెప్పులతో కొట్టుకుని వేసుకున్న జాకెట్లను చింపుకొన్న సంఘటన మక్తల్ నారాయణపేట మధ్య తిరిగే షటిల్ బస్సులో చోటు చేసుకుంది. ఈ గొడవ మంగళవారం మధ్యాహ్నం నారాయణపేట బస్టాండు నుంచి చివాట్లతో నోటి మాటలతో ప్రారంభమై చివరకు చెప్పులతో ఒకరిని ఒకరు కొట్టుకుని జాకెట్లను చింపుకొనేంతలా మక్తల్ బస్టాండ్ వచ్చే వరకు కొనసాగింది. బూతుమాటలతో తిట్టుకోవడం, చెప్పులతో కొట్టుకుంటున్న దృశ్యాన్ని బస్సుల్లోని ప్రయాణికులు సినిమా చూసినట్టుగా చూసి నవ్వుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళలు సీట్ల కోసం కోట్టుకునే వరకు దిగజారిందా అని నవ్వుకున్నారు. గొడవ వద్దని కండక్టర్ కొంత మంది జోక్యం చేసుకొని వారిస్తే వారిని బూతు మాటలతో తిట్టడంతో వెనక్కు తగ్గారు. ప్రస్తుత వేసవికాలంలో ప్రయాణికులకు తగ్గట్టుగా బస్సులను నడిపితే మహిళల మధ్య సీట్లకోసం గొడవలు జరగవని పలువురు మహిళలు అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు భరోసా కల్పించాలి

**వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**



**తెలంగాణ బ్యూరో మే 06(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగేలా మెరుగైన సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం చేశారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ప్రభుత్వ ఆసుపత్రుల బ్రాండింగ్‌పై శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా పవర్ పాయింట్ ద్వారా చేపట్టే అంశాలను వివరించారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 202 ప్రభుత్వ ఆసుపత్రులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని 100 పడకల పైన ఉన్న ఆస్పత్రుల (40)ను దశలవారీగా బ్రాండింగ్ చేయాలని మంత్రి వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు ఓపీ, ఐపీ పెంచాలన్నారు. సర్జరీలను సకాలంలో అందించాలన్నారు. సామాన్యులకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందిస్తారని భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ బ్రాండింగ్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజల అవసరాలకు అనుగుణంగా బెడ్‌ల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు, ఎక్విప్‌మెంట్ (సిటీ, ఎంఆర్ఐ)లను సమకూర్చడం, బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బ్రాండింగ్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫైర్ సేఫ్టీ, ఎలక్ట్రికల్ సేఫ్టీ, డ్యూటీ రూమ్, సీసీటీవీల పర్యవేక్షణ, సెక్యూరిటీ అవుట్ పోస్టుల ఏర్పాటు, రెడ్ అలారం సిస్టంలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో భాగంగా ఐపీ. ఓపీ విభాగాలకు వచ్చే పేషెంట్లకు టాయిలెట్ బ్లాక్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రిలో స్ట్రక్చరల్ రిపేర్లు, వివిధ విభాగాలకు సంబంధించి ప్రత్యేక కౌంటర్లు, సైనేజ్ బోర్డులు, అంతర్గత రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు చేపట్టాలన్నారు.

ఆస్పత్రిలో క్యాంటీన్, మంచినీటి సౌకర్యం, పేషంటు వెంట వచ్చే అటెండర్ల సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించాలన్నారు. ఆసుపత్రులలో ప్రత్యేకంగా రిసెప్షనిస్టు, కామన్ ఏరియా, బయో మెడికల్ వేస్టేజీ, ల్యాండ్ స్కేపింగ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆస్పత్రులలో పరిపాలన విభాగాన్ని ఏర్పాటు చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును పరిశీలించి వచ్చిన వైద్యశాఖ అధికారులు ఆయా రాష్ట్రాలలో ఆసుపత్రుల పనితీరు నివేదికను మంత్రి దామోదర్ రాజనర్సింహాకి వివరించారు.

తెలంగాణలో వైద్య సేవలు దేశంలో వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, ఎక్విప్మెంట్‌లను ఆసుపత్రులకు సమకూర్చి వైద్య సేవల బలోపేతానికి నిర్దిష్టమైన విధానాలను రూపొందించి అమలు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు సూచించారు.

## ధనవంతుల సన్నబియ్యం దళారుల గూటికి

**తెలంగాణ బ్యూరో మే 06(ప్రజాక్షేత్రం):**రాష్ట్రంలో ధనవంతులు తీసుకోవాల్సిన సన్నబియ్యం రేషన్ మాఫియా గూటికి చేరుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్‌కార్డులు పొందిన లబ్దిదారులు కోటీశ్వర్లు కావడంతో మొదటి నుంచి వారు ఉచిత బియ్యం తీసుకోవడం లేదు. వారు బ్లాక్‌మార్కెట్‌లో దర్జాగా అమ్మకాలు చేశారు. ఇలాంటి దందా నడవకూడదనే లక్ష్యంతో ఏప్రిల్ నుంచి ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చింది. దొడ్డు పంపిణీ చేయడంతో పేదలు వాటిని వినియోగించడం లేదని వాటిని దళారులకు అమ్మకాలు చేస్తున్నారని పలు తనిఖీలో బయటపడింది. దీంతో ప్రభుత్వం పీడీఎస్ రైస్‌అక్రమ రవాణను అడ్డుకునేందుకు సన్నబియ్యం పథకం తీసుకొచ్చిన రేషన్‌మాఫియా తన దందాకు కొత్త మార్గాలు వెతుకుతూ కొనసాగేందుకు ప్లాన్ చేస్తోన్నట్లు తెలిసింది. రేషన్‌డీలర్ల సహాయంలో గతంలో ఉచిత బియ్యం తీసుకోని వారి వివరాలు ఇవ్వాలని కోరడంతో వారు ఇచ్చిన జాబితా ప్రకారం రేషన్‌కార్డు దారులకు ఫోన్‌చేసి మీరు రేషన్‌బియ్యం తీసుకోవడం లేదుగా తమకు ఇస్తే కిలో రూ. 25 ఇస్తామని పేర్కొనడం అక్రమ కార్డు దారులంతా ఉచితంగా వచ్చిన డబ్బును ఎందుకు వదులుకోవాలని భావిస్తూ తమ రేషన్‌కార్డు నెంబర్‌వంటి వివరాలిస్తూ డీలర్ల వద్దకు దళారుల అనుచరులు వెళ్లితే ఓటిపి నెంబర్‌చెబుతూ అక్రమ రైస్‌దందాకు ధనవంతులు కుటుంబాలు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పెద్ద హోటళ్లకు సరఫరాకు ప్లాన్**

దళారులు సన్నబియ్యం కొనుగోలు చేసి నగరంలో పెద్ద హోటళ్లతో పాటు పక్క రాష్ట్రాలైన ఏపి, కర్నాటక, ఒరిస్సా, గోవాలోని తరలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో డీలర్లు దనవంతులకు సంబంధించిన రైస్‌ను వారే తీసుకుని రూ.3 లాభంతో దళారులకు క్వింటాల్‌కొద్దిగా అమ్మేవారు. ఈసారి తమకు ఇబ్బందులు ఎదురైతాయనే భయంతో దళారులకు సహకరిస్తూ కమిషన్‌తీసుకుంటున్నట్లు రేషన్‌దుకాణాల వద్ద చర్చ జరుగుతోంది. డీలర్లు, దళారులు కుమ్మకై సన్నబియ్యం తింటే రోగాలు వస్తాయని, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, ఇతర కూలీలు సక్రమంగా పనిచేయలేరని, వాటిని వండితే పోషకాలు ఉండవని రేషన్‌కోసం లబ్దిదారులు వస్తే సన్నబియ్యంపై అసత్య ప్రచారం చేస్తూ తమకు బియ్యం ఇవ్వాలని కోరుతున్నారు.

**రాష్ట్రంలో 8 నుంచి 10 లక్షల వరకు అక్రమకార్డులు**

ప్రభుత్వం పంపిణీ చేసే సన్నబియ్యం పథకానికి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోంది. అక్రమంగా ఉన్న రేషన్‌కార్డులు ఏరివేయకుండా అందరికి ఇవ్వడంతో గతంలో మాదిరిగా పీడీఎస్‌రైస్‌పక్కదారి పడుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 90.71 లక్షల కార్డులు ఉండగా 2.93 కోట్ల మంది లబ్దిదారులు ప్రయోజనం పొందుతున్నారు. వీరికి నెలకు ప్రభుత్వం 1.86లక్షల మెట్రిక్‌టన్నులు బియ్యం సరఫరా చేస్తోంది. ప్రస్తుతం కార్డులో 8 నుంచి 10 లక్షల వరకు అక్రమ కార్డులు ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ అంచనా వేసింది. ఆరోగ్య శ్రీ, సంక్షేమ శాఖల నుంచి రాయితీ రుణాలు, పిల్లలకు స్కాలర్‌షిప్ లు పొందేందుకు కార్డులు తీసుకున్నట్లు గతంలోనే గుర్తించారు. గ్రేటర్‌హైదరాబాద్ పరిధిలోనే 1.50 లక్షల కార్డులు ఉన్నట్లు గుర్తించి గత ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా వాటి గురించి పట్టించుకోలేదు. దీంతో ఆకార్డులు అదే విధంగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్‌ప్రభుత్వం తొలగిస్తుందని అధికారులు భావించినప్పటికి వాటి ఊసే ఎత్తడం లేదని జిల్లాల పౌరసరపరాల అధికారులు వెల్లడించారు.



# డాక్టర్ వాట్సాప్ వైద్యం గర్భంలోనే కవలలు మృతి

- నొప్పులతో ఆసుపత్రికి వెళ్లిన గర్భవతి
- డాక్టర్ వాట్సాప్ సూచనలతో చికిత్స చేసిన నర్సు
- వైద్యం వికటించడంతో కవలలు మృతి
- ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలి నిర్వాకం




**రంగారెడ్డి బ్యూరో మే 06(ప్రజాక్షేత్రం):** ఆసుపత్రికి వచ్చిన గర్భిణీకి వైద్యం చేయాలని నర్సుకు ఎక్కడో ఉన్న వైద్యురాలు వాట్సాప్ ద్వారా సూచించడంతో వైద్యం వకటించి గర్భంలోనే కవలలు మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లాలో జరిగింది. పెళ్లైన ఏడేళ్ల తర్వాత సంతానం కలుగుతుందని ఆనందపడ్డ ఆ తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం

**వాట్సాప్‌లో డాక్టర్ సూచనలతో**

ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు గ్రామానికి చెందిన బుట్టి గణేశ్, కీర్తిలకు ఏడేళ్ల కిందట పెళ్లి జరిగింది. ఈ దంపతులకు సంతానం కలగకపోవడంతో ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రిలో డాక్టర్ అనూషారెడ్డి దగ్గర వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న కీర్తికి ఆదివారం రాత్రి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు ఇదే ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో డాక్టర్ అందుబాటులో లేరు. డాక్టర్‌కు ఫోన్ చేశారు. ఆమె వాట్సాప్‌లో చేసిన సూచనల మేరకు నర్సు, గర్భిణి కీర్తికి ఇంజక్షన్లు ఇచ్చి చికిత్స చేశారు. వైద్యం వికటించి గర్భంలో ఉన్న ఇద్దరు మగ శిశువులు మృతి చెందారు.

**డబ్బులు చెల్లించాలని యాజమాన్యం డిమాండ్**

అనంతరం చికిత్సకు రూ.30వేలు చెల్లించాలని బాధితులను ఆసుపత్రి యాజమాన్యం డిమాండ్ చేసింది. మీ నిర్లక్ష్యం వల్లే కవల శిశువులు మరణించారు. పైగా మమ్మల్నే డబ్బులు చెల్లించమంటున్నారు అంటూ బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఇప్పటికే సంతానం కోసం రూ.15 లక్షల వరకు ఖర్చు చేశామని, కవల పిల్లలు పుడుతున్నారని తెలిసి సంతోషంగా ఉన్న సమయంలో ఇలా వైద్యురాలి నిర్లక్ష్యంతో దారుణం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆసుపత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైద్యాధికారి వెంకటేశ్వరరావు వచ్చి వివరాలు తెలుసుకుని ఆసుపత్రిని సీజ్ చేశారు. కీర్తి భర్త గణేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసుపత్రిపై కేసు నమోదు చేసినట్లు సీఐ జగదీశ్ తెలిపారు.

## ఎసిబి వలలో ఇద్దరు జడ్‌పి కార్యాలయ ఉద్యోగులు

**వరంగల్ మే 06(ప్రజాక్షేత్రం)** జిల్లా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గాదెగోని సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సానికొమ్ము సౌమ్య ఎసిబి దాడిలో పట్టుబడ్డారు. తోటి ఉద్యోగి మెడికల్ లీవ్ సెటిల్ మెంట్ బిల్ కోసం వారు రూ.60 వేలు లంచంగా డిమాండ్ చేశారు. అందులో భాగంగా బాధితుడి నుంచి ముందస్తుగా కార్యాలయ సూపరింటెండెంట్ రూ.25 వేలు లంచంగా తీసుకుంటుండగా మంగళవారం ఎసిబి అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. ఎసిబి డిఎస్‌పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ 2023=24 సంవత్సరంలో పలుమార్లు అనారోగ్యం కారణంగా విధులకు రాలేక మెడికల్ లీవ్ తీసుకున్నాడు. 2025 జనవరి నుండి నిత్యం విధులకు హాజరవుతున్నాడు. అతని మెడికల్ లీవ్ పీరియడ్‌కు సంబంధించి లీవ్ సెటిల్‌మెంట్ చేసి ట్రెజరీకి పంపించడం కోసం సూపరింటెండెంట్ సుధాకర్, సంబంధిత సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ సౌమ్య లంచంగా రూ.60 వేలు డిమాండ్ చేశారు. ఇందులో రూ.40 వేలు బిల్లు వచ్చిన తదుపరి ఇవ్వాలని, ముందుగా తనకు రూ.20 వేలు ఇవాలని సుధాకర్, రూ.5 వేలు తనకు ఇవ్వాలని సౌమ్య డిమాండ్ చేశారు. అయితే, వారు అడిగిన డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక బాధితుడు హన్మకొండ ఎసిబి కార్యాలయాన్ని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో తోటి ఉద్యోగి సూపరింటెండెంట్ కు రూ. 20 వేలు, సౌమ్యకు రూ. 5 వేలు ఇచ్చే క్రమంలో సౌమ్యకి ఇచ్చే డబ్బులు కూడా సూపరింటెండెంట్‌కు ఇవ్వాలని సూచించారు. దీంతో రూ.25 వేలు సూపరింటెండెంట్‌కు ఇస్తుండగా వారిని రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. డబ్బులను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని బుధవారం ఉదయం వరంగల్ ఎసిబి కోర్టులో హాజరుపరుస్తామని డిఎస్‌పి తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే ఎసిబి కార్యాలయాన్ని సంప్రదించాలని గానీ, ఫోన్ నెంబర్ 9440446106 ద్వారాగానీ, కార్యాలయ టోల్ ఫ్రీ నెంబర్ 1064ను గానీ సంప్రదించాలని ప్రజలకు సూచించారు.




## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ఎక్కడ..!

**కొల్లాపూర్ మే 06(ప్రజాక్షేత్రం):**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రభుత్వం చేసిన చట్టాలు మసక బారి పోతున్నాయి. ఇందుకు గాను బాల కార్మిక వ్యవస్థను పకడ్బందీగా నిర్మూలించేందుకు జిల్లా స్థాయిలో పర్యవేక్షణ అధికారుల బృందం పనిచేస్తుంది. కానీ కొల్లాపూర్ పట్టణంలో ఉన్న నాలుగు మద్యం షాపులు, రెండు బార్లు ఉన్నాయి. అయితే వైన్స్ షాపుల పక్కనే పర్మిట్ రూమ్ లను కొనసాగిస్తున్న నిర్వాహకులు పదేళ్లు నిండని బాలురను పనిలో పెట్టుకొని పని చేయించుకుంటున్నారు.

పట్టణంలో ఇలా అనేక పర్మిట్ రూంలలో ఇలా బాల కార్మికులతో పని చేయించుకుంటున్నారు. అందులో పనిచేస్తున్న బాల కార్మికులను చూసి మద్యం ప్రియులు అవాక్కయిపోతున్నారు. కొల్లాపూర్ పట్టణంలోని అమృతం వైన్స్ పక్కన



పర్మిట్ రూంను ఊడుస్తూ శుభ్రం చేసే పనిలో ఉన్న ఓ బాలకార్మికుడు మంగళవారం దిశ, ప్రతినిధికి కనిపించాడు. కార్మిక శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడం మూలంగానే ఈలాంటి సంఘటనలు చోటు చేసుకుంటుంది. పాఠశాలకు వెళ్లి విద్యాభ్యాసం నేర్చుకోవాల్సిన పిల్లలు ఇలా పనులు చేస్తూ బాల కార్మికులుగా మారుతున్నారు.

## జోరుగా మద్యం అమ్మకాలు..

# మత్తులో యువత

**బంట్వారం మే 06(ప్రజాక్షేత్రం):** వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం పరిధిలోని సల్బత్తాపూర్ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ జోరుగా జరుగుతుంది. ప్రతి చాయ్ హోటల్స్, కిరాణా దుకాణాలలో విచ్చలవిడిగా మద్యం లభిస్తుంది. పేరుకు మాత్రం కిరాణా దుకాణాలు కానీ ఉదయం 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు యథేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. 18 నుంచి 35 ఏళ్ళ యువకులు మద్యానికి బాని సై వారి వారి కుటుంబాల్లో గొడవలు సృష్టిస్తున్నారు. ఒక క్వాటర్ కి, బీర్ సీసాలకి ఎంఆర్పి రేటు కన్నా, 20 నుంచి 50 రూపాయల వరకు అధికంగా వసూళ్లు చేస్తూన్నారు. మద్యానికి బానిసైన యువకులు ఇప్పటి వరకు కొంత మంది చనిపోయారు కూడా. కొన్ని కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి శోక సంద్రంలో మునిగి పోయాయి. ఇదిలా ఉంటే ఆదివారం సల్బత్తాపూర్ గ్రామంలో ఓ బెల్ట్ షాప్ యజమానికి, ఓ యువకుడికి మద్యం అమ్మకం విషయంలో మాట మాట పెరిగి ఇద్దరు గొడవ పడ్డారు. ఆ గొడవలో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి, తీవ్ర రక్తస్రావం కూడా జరిగింది. ఇంకా ఎంత మంది యువకులు మద్యం బారిన పడి ప్రాణాలు కోల్పోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా తెలిసి తెలియనట్లుగా ఎక్సైజ్ ఆధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ అధికారులు తగు చొరవ తీసుకొని మా గ్రామంలో బెల్ట్ షాపుల పైన తగు చర్యలు తీసుకొని మద్యం అమ్మకాలు నిషేధించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## ఉద్యమం ముసుగులో పార్టీని నిర్మించుకున్నారు.. రాష్ట్రాన్ని దొంగల్లా దొచుకున్నారు

**ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**



**హైదరాబాద్ మే 06(ప్రజాక్షేత్రం):**బిఆర్ఎస్ నాయకులు ఉద్యమం ముసుగులో పార్టీని నిర్మించుకుని, అధికారం రాగానే రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకున్నారని ఎంఎల్‌సి అద్దంకి దయాకర్ ఆరోపించారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన పనులకు మంచి పేరు వస్తుందనే అక్కసుతో బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ కడుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సిఎం నిజయితీగా వివరించారని అన్నారు. హైడ్రాపై అనవసరంగా నిందలు వేస్తున్నారని పేర్కొన్నారు. కెసిఆర్‌కు కాలు విరిగినా గుణం మారలేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌ను తట్టుకునే ధైర్యం ఎవరికీ లేదని, కెటిఆర్, హరీష్ రావు దిష్టి బొమ్మల్లా ఉండటం తప్ప ఏ చేయలేరని విమర్శించారు. తేదీ, సమయం చెబితే తాను బిజెపి కార్యాలయానికి వస్తామని, తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ఈటెల రాజేందర్ సగం బిజెపి, సగం బిఆర్ఎస్ అని, అటువంటి వ్యక్తి నిబద్ధతతో నిరంతరం ప్రజల కోసం పనిచేసే రేవంత్ రెడ్డి గురించి మాట్లాడటం హస్యాస్పదం అని పేర్కొన్నారు. రెడ్డి బిడ్డ అంటున్న రెవంత్ రెడ్డి బిసిలకు 42 శాతం రిజర్వేన్లు కల్పించి దేశానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన కెసిఆర్ గురించి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని దోచుకున్న వారికి బిజెపి నాయకులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఉద్యోగ సంఘాల సమస్యలు సామరస్యంగా పరిష్కరిస్తామని, బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా జైల్లో పెట్టమని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలు ప్రతి పక్షాల మాయలోపడి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్, బిజెపి నాయకులకు లేదని చెప్పారు.

## రైతుల కష్టాలు తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట అర్బన్, మే 06(ప్రజాక్షేత్రం):**

సిద్దిపేట అర్బన్ మండల్ ఎన్సాన్ పల్లి గ్రామంలో అకాల వర్షానికి బీటిలో వడ్లు తడిచిన కారణంగా కాంగ్రెస్ నాయకులు రైతులతో మాట్లాడడం జరిగింది. వారి ఇబ్బందులను తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల్ అధ్యక్షులు కొలిమి బుక్షపతి ఓబిసి అర్బన్ మండల్ జనరల్ సెక్రెటరీ బొల్లం నవీన్ గౌడ్ ఎన్సాన్ పల్లి గ్రామ అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త లుక్ లో ఎన్టీఆర్..

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు. కర్ణాటకలో మొన్నటి వరకు షూటింగ్ నిర్వహించారు. షూటింగ్ సెట్స్ నుంచి తాజాగా ఎన్టీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ లో కనిపించారు. చూస్తుంటే చాలా రగ్గడ్ లుక్ లో ఉన్నారు. కాస్త బక్కగా మారిపోయిన ఎన్టీఆర్.. గుబురు గడ్డంతో కొత్త లుక్ లోకి మారిపోయాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి లుక్ లో గతంలో కనిపించాడు. మళ్లీ ఇప్పడే కనిపిస్తున్నాడు.

ఓ వైపు వార్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అది ఇంకా రిలీజ్ కాకముందే ప్రశాంత్ నీల్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. 2026 జూన్ 25న రిలీజ్ చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే విదేశాల్లో షూటింగ్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ మూవీ అంటే కచ్చితంగా ఎలివేషన్లు ఉండాల్సిందే. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి ఎలివేషన్లు ఉంటాయో చూడాలి. ఈ మూవీలో ఇంకా నటీనటులను తీసుకుంటూనే ఉన్నారు.



## పవన్ కల్యాణ్ తో డేటింగ్ చేస్తా..

యంగ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా గురించి పరిచయం అక్కర్లేదు. జాతిరత్నాలు సినిమాతో ఎంట్రీ ఇస్తూనే అందరి చూపు తన మీద పడేసుకుంది. హైట్, క్యూట్ అన్నట్టు కుర్రాళ్లను పడేస్తున్న ఈ బ్యూటీ.. తాజాగా పవన్ కల్యాణ్, ప్రభాస్ మీద సంచలన కామెంట్లు చేసింది. వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడిపేస్తున్న ఈ భామ తాజాగా యాంకర్ సుమ నిర్వహిస్తున్న చాట్ షో ప్రోగ్రామ్ లేటెస్ట్ ఎపిసోడ్ కు గెస్ట్ గా వచ్చింది. ఇందులో సుమ కొన్ని ఇంట్రెస్టింగ్ ప్రశ్నలు వేసింది. నీకు ఛాన్స్ వస్తే ఎవరితో డేట్ చేస్తావ్, ఎవరిని పెళ్లి చేసుకుంటావ్ అని అడిగింది. ఫరియా మాట్లాడుతూ.. 'నాకు ఛాన్స్ వస్తే పవన్ కల్యాణ్ తో డేటింగ్ చేస్తా.. ప్రభాస్ ను పెళ్లి చేసుకుంటా' అంటూ చెప్పకొచ్చింది.

ఈ కామెంట్లు వెంటనే వైరల్ అయిపోతున్నాయి. అటు ప్రభాస్ ఫ్యాన్స్, ఇటు పవన్ ఫ్యాన్స్ చిట్ట కామెంట్స్ ను విపరీతంగా వైరల్ చేసేస్తున్నారు. ఇది తమ హీరోల క్రేజ్ అంటూ తెగ పోస్టులు పెట్టేస్తున్నారు. ఫరియా వరుస సినిమాలు చేస్తున్నా ఆమెకు మాత్రం స్టార్ డమ్ ఇంకా రావట్లేదు. డ్యాన్సర్ గా కెరీర్ మొదలు పెట్టిన ఆమె.. తర్వాత నటనపై ఉన్న ఇంట్రెస్ట్ తో జాతిరత్నాలు ఆడిషన్ కు వెళ్లింది. అదే ఆమెకు ప్లస్ అయింది. ఆ మూవీతో మంచి ఎంట్రీ హిట్ పడింది. ఇప్పటికీ ఆమెను ఫరియా అని కాకుండా చిట్టి అనే పిలుస్తున్నారంటే ఆమె పాత్రకు దక్కిన గుర్తింపు అనే చెప్పకోవాలి.



## ఓజీ షూటింగ్ అప్డేట్

పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ కు వరుస గుడ్ న్యూస్ లు వస్తున్నాయి. ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న హరిహర వీరమల్లు మూవీని త్వరలోనే రిలీజ్ కు రెడీ చేస్తున్నారు. ఇంకోవైపు ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న ఓజీ మూవీ గురించి క్రేజీ అప్డేట్ వచ్చేసింది. పవన్ కెరీర్ కు తగ్గ మూవీ అనే హైప్ ఉంది. ఇప్పటి వరకు ఈ మూవీ షూటింగ్ కొంత మాత్రమే జరిగింది. పవన్ కల్యాణ్ పాలిటిక్స్ లో బిజీగా ఉండటం వల్ల ఈ మూవీ షూటింగ్ రెగ్యులర్ గా జరగట్లేదు. కొంత వరకు తాడేపల్లిలో సెట్స్ వేసి మరీ తీశారు. కానీ మెయిన్ షూటింగ్ ఇంకా పెండింగ్ లో ఉంది. ప్రస్తుతం పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు షూటింగ్ లో పాల్గొంటున్నాడు.

ఇది త్వరలోనే కంప్లీట్ కాబోతోంది. దీని తర్వాత మే 14 నుంచి ఓజీ షూటింగ్ లో పాల్గొనబోతున్నాడు పవన్. ఈ విషయాన్ని మూవీ యూనిట్ చెబుతోంది. అంటే ఓజీ మూవీ త్వరగా కంప్లీట్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇక నుంచి ఓజీ మూవీ షూటింగ్ ను దశలవారీగా కంప్లీట్ చేయనున్నాడంట పవన్. అసలే ఓజీ ఫీవర్ రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ మూవీ ఎప్పుడు వస్తుందా అని ఆయన ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ గ్లింప్స్, సాంగ్ హైప్ పెంచేశాయి. సుజీత్ డైరెక్షన్ లో వస్తున్న ఈ మూవీలో గ్యాంగ్ స్టర్ పాత్రలో పవన్ నటిస్తున్నాడు.






## విష్ణుప్రియ అందాల జాతర..

హాట్ యాంకర్ విష్ణుప్రియ ఎప్పటికప్పుడు రెచ్చిపోతూనే ఉంటుంది. ఘాటుగా పరువాలను ఆరబోస్తూ కుర్రాళ్లను వలలో వేసుకుంటోంది. యాంకర్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఈ భామ.. ఆ తర్వాత కుర్రాళ్లలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. పటాస్ ప్రోగ్రామ్ తో మొదలైన ఆమె కెరీర్.. ఆ తర్వాత బుల్లితెర షోలలో మెరుస్తూ దూసుకుపోయింది. అదే టైమ్ లో ఘాటుగా అందాలను మొత్తం ఆరబోస్తూ ఫాలోయింగ్ పెంచేసుకుంది. హీరోయిన్లకు ఏ మాత్రం తగ్గను అన్నట్టు రెచ్చిపోతూనే ఉంది ఈ బ్యూటీ. ఆ తర్వాత సినిమాల్లో కూడా నటించినా పెద్దగా వర్కౌట్ కాలేదు. ప్రస్తుతం కొన్ని షోలలో నటిస్తూనే ప్రైవేట్ ఆల్బమ్స్ చేస్తోంది. ఈమె ఎంత బిజీగా ఉన్నా సరే తన ఘాటు అందాలను మాత్రం చూపించకుండా ఊరుకోదు. తాజాగా పింక్ కలర్ ఫ్రాక్ లో దుమ్ము రేపింది. ఇందులో తన భారీ అందాలను యమ ఘాటుగా కెమెరాలకు చూపించేస్తోంది. ఇంతటి అందాలను చూసిన తర్వాత కుర్రాళ్ల పరిస్థితి ఏంటి అంటూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. ఎంతైనా విష్ణుప్రియ అందాలకు ఉన్న క్రేజ్ కు ఈ మాత్రం చూపించాల్సిందే అంటున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330